స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com

PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 53 | ఆదివారం, 12 జులై, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 53 | SUNDAY, JULY 12, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |


## కావాలనే కన్నెపల్లి పంపులు తెరవడం లేదు

- మరోమారు ప్రభుత్వంపై హరీష్‌రావు ఆరోపణలు



2 లో..



# కాళేశ్వరంపై ఎన్డీఎస్ఏ సూచనలే పాటిస్తాం

- కిలాడీల కమిటీ సూచనలు పాటించం • ప్రాజెక్టులోని 3 బ్యారేజీల్లో నీరు నింపకూడదని ఎన్డీఎస్ఏ తెలిపింది • గేట్లు ఎత్తకుండా మూసివేస్తే బ్యారేజీలు పూర్తిగా దెబ్బతింటాయని వ్యాఖ్య • కాళేశ్వరం ప్రాజెక్టు అంశంపై సీఎం రేవంత్ రెడ్డి మీడియా సమావేశం

హైదరాబాద్, జూలై 11 (వార్తా వేదిక సూర్య):

కాళేశ్వరంపై బీఆర్ఎస్ నేతలు అవాస్త వాలు మాట్లాడుతున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని 3 బ్యారేజీల్లో నీరు నింపకూడదని ఎన్డీఎస్ఏ తెలిపిందని, ఆ నివేదిక మేరకే కమిటీ వేసి బ్యారేజీల పునరుద్ధరణకు యత్నిస్తామని తెలిపారు. బ్యారేజీలు పునరుద్ధరించే వరకు గేట్లు ఎత్తి ఉంచాలని ఎన్డీఎస్ఏ ఆదేశించిందని, ఒకవేళ గేట్లు ఎత్తకుండా మూసివేస్తే బ్యారేజీలు పూర్తిగా దెబ్బతింటాయని, గేట్లు దించకుండా అక్కడ నీళ్లు లిఫ్ట్ చేయడం కుదరదని తెలిపారు. సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మిగతా 2లో..



## తెలంగాణపై ఎమిరేట్స్ దృష్టి

- ఏ-380 సర్వీసులకు సానుకూల సంకేతాలు • సీఎం రేవంత్‌రెడ్డితో ఎమిరేట్స్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ భేటీ • విమాన సర్వీసుల విస్తరణ, ఎంఆర్వో కార్యకలాపాలపై చర్చ

2 లో..

# ఎన్నికలు ఎప్పుడొచ్చినా.. 7 సీట్లు కూడా రావు



- ప్రజలు కాంగ్రెస్ పార్టీని బొందపెట్టడం ఖాయం • సీఎం రేవంత్‌రెడ్డి సర్వేలోనూ బీఆర్ఎస్‌కు 78 సీట్లే వస్తాయని స్పష్టంగా తేలింది • పార్టీ ఫిరాయించిన ఎంఎల్ఏలతో రాజీనామా చేయించి ఉప ఎన్నికలకు రావాలి • హరీశ్‌రావు మా సైనికుడు • ఆయనపై పుకార్లు కొత్తేమీ కాదు.. హరీశ్ కేసీఆర్ వెంటే ఉన్నాడు • బీఆర్ఎస్ పార్టీకి ఆయన రక్షణ కవచం లాంటివాడు • పుకార్లపై వందలసార్లు తిప్పికొట్టాం • రేవంత్‌రెడ్డి నాలుగు పార్టీలు మారిండు • ఢిల్లీకి పోతే పొద్దున కాంగ్రెస్‌తో.. రాత్రికి బిజెపితో ఉంటడు • రేవంత్‌కు దమ్ముంటే ఉపఎన్నికలకు సిద్ధమవ్వాలి

హైదరాబాద్ ప్రతినిధి, జూలై 11 (వార్తా వేదిక సూర్య):

తెలంగాణ రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ పార్టీకి ఏడు సీట్లు కూడా రావని, ప్రజలు ఆ పార్టీని బొంద పెట్టడం ఖాయమని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సర్వేలో కూడా స్పష్టంగా బీఆర్ఎస్‌కు 78 సీట్లు వస్తాయని స్పష్టంగా తేలిందన్నారు. బీఆర్ఎస్‌ను మొలకెత్తనివ్వబోనన్న రేవంత్ రెడ్డి జెడ్పీటీసీ ఎన్నికలు పెట్టాలని లేదా అసెంబ్లీ రద్దు చేసి మొత్తం ఎన్నికలకు సిద్ధం కావాలని డిమాండ్ చేశారు. కనీసం ఫిరాయించిన పదిమంది ఎమ్మెల్యేలచే రాజీనామా చేయించి ఉపఎన్నికలకు సిద్ధం కావాలని కేటీఆర్ అన్నారు. కేసీఆర్ తయారు చేసిన సైనికుడు, ఆయనకు రక్షణ కవచంగా ఉన్న నాయకుడు హరీశ్ రావుపై పుకార్లు కొత్త కాదని వ్యాఖ్యానించారు. హరీశ్ రావు చాలా సార్లు స్పష్టంగా చెప్పారని గుర్తు చేశారు. శీల పరీక్ష పెట్టాల్సింది హరీశ్ రావుకు కాదని, రేవంత్ రెడ్డికి అని కేటీఆర్ అన్నారు. ఢిల్లీ వెళ్లి ఉదయం కాంగ్రెస్, రాత్రికి బీజేపీ కాళ్లు పట్టుకునే రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ నేతలు, హరీశ్‌రావు గురించి మాట్లాడడం విడ్డూరమని ఎద్దేవా చేశారు. పార్టీ మారే విషయమై రేవంత్ రెడ్డి ఎంత తక్కువ మాట్లాడితే అంత మేలన్నారు. మేడిగడ్డ ఆనకట్ట వద్ద యథాతథ స్థితి కొనసాగిస్తూనే కన్నెపల్లి వద్ద నీటిని ఎత్తిపోయవచ్చని విశ్రాంత ఇంజనీర్ల సంఘం కూడా స్పష్టంగా చెప్పినప్పటికీ రేవంత్ రెడ్డికి భేషజాలు అడ్డు వస్తున్నాయని ఆక్షేపించారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. తెలంగాణ భవన్‌లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాజకీయ పరిస్థితులు, సాగునీటి అంశం, మహిళల భద్రత, షాబాద్ ఘటనపై స్పందిస్తూ ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందన్నారు. రేవంత్ రెడ్డి సొంతంగా చేయించుకున్న సర్వేలోనే బీఆర్ఎస్‌కు 78 అసెంబ్లీ స్థానాలు వస్తాయని తేలిందని కేటీఆర్ పేర్కొన్నారు. ఆ సర్వే చేయించలేదని ముఖ్యమంత్రి దేవుడి సాక్షిగా చెప్పాలని సవాల్ విసిరారు. తన పాలనపై విశ్వాసం ఉంటే పార్టీ మారిన ఎమ్మెల్యేల స్థానాల్లో ఉపఎన్నికలు నిర్వహించాలని, లేకపోతే అసెంబ్లీని రద్దు చేసి ప్రజల తీర్పు కోరాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రిగా ఎన్నిక కావడం కలగానే మిగిలిపోతుందని వ్యాఖ్యానించారు. సాగునీటి అంశంపై స్పందించిన కేటీఆర్, గోదావరిలో లక్షల క్యూసెక్కుల నీరు సముద్రంలోకి వృథాగా పోతున్నప్పటికీ ప్రభుత్వం కన్నెపల్లి పంప్‌హౌస్ ద్వారా నీటిని ఎత్తిపోసే చర్యలు మిగతా 2లో..



## సెమీకండక్టర్ రంగంలో తెలంగాణకు మరో మైలురాయి

- దేశంలో తొలి సీఎంపీ ప్యాడ్ టెక్నాలజీస్ హబ్ ప్రారంభం • టీ-వర్క్స్‌లో లాంఛనంగా ప్రారంభించిన మంత్రి శ్రీధర్‌బాబు • చిప్ తయారీలో హైదరాబాద్‌కు జాతీయ స్థాయి గుర్తింపు

హైదరాబాద్, జూలై 11 (వార్తా వేదిక సూర్య):

సెమీకండక్టర్ తయారీ రంగంలో తెలంగాణ మరో కీలక ముందడుగు వేసింది. చిప్‌ల తయారీలో అత్యంత కీలకమైన కెమికల్ మెకానికల్ పాలిషింగ్ (సీఎంపీ) ప్యాడ్ టెక్నాలజీకి సంబంధించిన దేశంలోనే తొలి హబ్ హైదరాబాద్‌లోని టీ-వర్క్స్ కేంద్రంలో ప్రారంభమైంది. జపాన్‌కు చెందిన మిగతా 2లో..

# యాదాద్రి నూతన పాలక మండలి ప్రమాణం

- మంత్రి కొండా సురేఖ సమక్షంలో ఘనంగా కార్యక్రమం • ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య హాజరు

హైదరాబాద్, జూలై 11 (వార్తా వేదిక సూర్య):



ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన నూతన పాలక మండలి ప్రమాణ స్వీకారోత్సవం శనివారం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధల మధ్య జరిగింది. తెలంగాణ దేవాదాయ, ధర్మాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ సమక్షంలో, స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన పాలక మండలి సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆలయ ప్రధాన అర్చకుల వేదమంత్రోచ్చారణల నడుమ దేవస్థాన నూతన ట్రస్ట్ బోర్డు చైర్మన్‌గా మన్నె సత్యనారాయణరెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ట్రస్ట్ బోర్డు సభ్యులుగా కొణిదెల సురేష్, జి. వినోద్ వెంకటస్వామి, చిలప్పుగారి విజయరాజం, విజయేందర్ తుల్ల, పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్, గుండు మల్లయ్య, స్వాతి కంతమనేని, ఎం.రాఘవేంద్రరావు, డి. లక్ష్మీనారాయణ నాయక్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, యాదాద్రి క్షేత్రానికి వచ్చే లక్షలాది మంది భక్తులకు మరింత మెరుగైన వసతులు, పారదర్శక సేవలు అందించే దిశగా నూతన పాలక మండలి అంకితభావంతో పని చేయాలని సూచించారు. యాదాద్రిని దేశంలోనే ఆదర్శ ఆధ్యాత్మిక క్షేత్రంగా మరింత అభివృద్ధి చేయడంలో ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందన్నారు. మంత్రి కొండా సురేఖ నూతన పాలక మండలికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, భక్తులకు నాణ్యమైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి, ఆలయ ప్రధానార్చకులు, పాల్గొన్నారు.



## మధుర గానం మూగబోయింది

- ఎస్. జానకి మృతితో సంగీత ప్రపంచంలో విషాదం • తీరని లోటని సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు జూపల్లి, కోమటిరెడ్డి నివాళి

హైదరాబాద్, (వార్తా వేదిక సూర్య):

చలన చిత్రసీమలో మరో విషాదం. సుప్రసిద్ధ గాయని ఎస్.జానకి కన్నుమూశారు. శుక్రవారం రాత్రి శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది తలెత్తడంతో కుటుంబ మిగతా 2లో..

# హైకమాండ్ ఆదేశిస్తే హరీశ్‌పై పోటీ

- వచ్చే ఎన్నికల్లో సిద్దిపేట నుంచే బరిలోకి • ఎంత పెద్దపులి అయినా.. వేటగాడి వ్యూహంలో పడాల్సిందే • ఓట్ల రాజకీయం కూడా అంతే.. • అందుకే నేనూ రెండుసార్లు ఓడిపోయా.. • పాలిటిక్స్‌లో కౌంటర్, ఎన్‌కౌంటర్ కామన్ • వచ్చే ఎన్నికల్లో 117 సీట్లే లక్ష్యం.. • రేవంత్ వ్యూహాలకు పూర్తి మద్దతు • ఎమ్మెల్యేల పనితీరులో మార్పు లేకపోతే సీటు కష్టమే • మీడియాతో చిట్‌చాట్‌లో కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి



హైదరాబాద్, జూలై 11 (వార్తా వేదిక సూర్య):

కాంగ్రెస్ పార్టీ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 117 స్థానాలను గెలుచుకుని వరుసగా రెండోసారి అధికారంలోకి రావడమే లక్ష్యంగా పనిచేస్తోందని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తెలిపారు. విలేకరుల చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే ఎన్నికల వ్యూహాన్ని ప్రారంభించారని, ఆయన తీసుకునే ప్రతి నిర్ణయానికి పార్టీ పూర్తి మిగతా 2లో..



## సింగరేణిలో ఉద్రిక్తత

- కవిత పర్యటనకు అడ్డంకులు
- సత్తుపల్లి జేవీఆర్ ఓసీపీ వద్ద పోలీసుల అడ్డగింత
- కార్మికుల హక్కుల కోసం పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరిక
- మెడికల్ బోర్డు ఏర్పాటు చేయకపోతే జూలై 20 నుంచి నిరవధిక దీక్ష ప్రకటించిన తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత

2 లో..

# రాష్ట్రవ్యాప్తంగా భూ రీసర్వేకు శ్రీకారం

- మార్చి 2027 నాటికి మూడు విడతల్లో పూర్తి చేయాలి • సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలి: మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి • కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో భూ భారతి, ఇందిరమ్మ ఇళ్లు, 2బీహెచ్‌కే పంపిణీపై సమీక్ష



హైదరాబాద్, జూలై 11 (వార్తా వేదిక సూర్య):

రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే లక్ష్యంతో భూ రీ-సర్వేను అత్యంత ప్రాధాన్యతగా చేపట్టాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. భూ భారతి చట్టం సమర్థవంతంగా అమలవ్వాలంటే రాష్ట్రవ్యాప్తంగా భూముల రీ-సర్వే తప్పనిసరి అని స్పష్టం చేసిన మంత్రి, మార్చి 2027 నాటికి మూడు విడతల్లో ఈ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
ఆదివారం
12 జులై, 2026
సంపుటి: 2 | సంచిక: 53
Follow:

## సింగరేణిలో ఉద్రిక్తత

హైదరాబాద్, జూలై 11 (వార్త వేదిక సూర్య):

సింగరేణి కార్మికుల సమస్యలను తెలుసు కునేందుకు ఖమ్మం జిల్లా సత్తుపల్లిలోని జేవీ ఆర్ ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టు (జేవీఆర్ ఓసీపీ)ని సందర్శించేందుకు వెళ్లిన తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత పర్యటన ఉద్రిక్తత కు దారితీసింది. హెచ్ఎంఎస్ నాయకులతో కలిసి ఓసీపీకి వెళ్లిన కవితను పోలీసులు, సిం గరేణి యాజమాన్యం అడ్డుకునేందుకు ప్రయ త్నించినప్పటికీ, నిర్బంధాలను అధిగమించి కార్మికులను కలిసేందుకు ప్రయత్నించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం, సింగ రేణి యాజమాన్యం, ఏఐటీయూసీ, ఐఎన్‌టీ యూసీ నాయకత్వాలపై ఆమె తీవ్ర విమర్శ లు గుప్పించారు. కార్మికులతో మాట్లాడకుం డా అడ్డుకోవడం ప్రజాస్వామ్య విరుద్ధమని కవిత ఆరోపించారు. కార్మికుల హక్కులను కాపాడాల్సిన గుర్తింపు కార్మిక సంఘాలు ప్రభుత్వంతో కుమ్మక్కై మౌనంగా వ్యవహరి స్తున్నాయని విమర్శించారు. సింగరేణిలో డిపెండెంట్ ఉద్యోగాలు, ఈపీ ఆపరేటర్ల ప్ర మోషన్లు, కార్మికుల భద్రత, విద్య, వైద్యం, నివాస వసతులు, ఆసుపత్రుల అభివృద్ధి వం టి అనేక సమస్యలు పేరుకుపోయినా వాటిపై స్పందించడం లేదని మండిపడ్డారు. సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం తక్ష ణమే చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా డిపెండెంట్ ఉద్యోగాల సమస్య పరిష్కారానికి మెడికల్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 20వ తేదీలోపు మెడికల్ బోర్డు ఏర్పాటు చేయకపోతే అదే రోజు నుంచి నిరవధిక నిరాహార దీక్ష ప్రారంభిస్తానని హెచ్చరించారు. గాంధేయ మార్గంలో పోరాడి ప్రభుత్వాన్ని నిర్ణయం తీసుకునేలా చేస్తామని స్పష్టం చేశారు. సింగరేణి కార్మికుల సొమ్ము తో నిర్మించిన ఆస్తులను ప్రైవేటు సంస్థలకు అప్పగించడం, కొత్త ఓపెన్‌కాస్ట్ గనులను ప్రైవేటీకరణ దిశగా తీసుకెళ్లడం సరికాదని కవిత పేర్కొన్నారు. భవిష్యత్తులో ప్రారంభించే అన్ని ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టులను సింగరేణి సం స్థ నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్మి కుల హక్కుల కోసం ప్రశ్నించే గొంతును అణ చివేయాలనే ప్రయత్నాలు ఫలించవని, గుర్తిం పు కార్మిక సంఘాల ఎన్నికల్లో హెచ్ఎంఎస్ పోటీ చేసి విజయం సాధిస్తుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం, ఏఐటీ యూసీ, ఐఎన్‌టీయూసీలకు ప్రజలు తగిన సమాధానం చెబుతారని అన్నారు. ఈ ఘటన తో సింగరేణి కార్మిక సంఘాల రాజకీయాలు, కార్మికుల సమస్యలు మరోసారి చర్చనీ యాంశంగా మారాయి.



## కావాలనే కన్నెపల్లి పంపులు తెరవడం లేదు

- మరోమారు ప్రభుత్వంపై హరీష్‌రావు ఆరోపణలు

సిద్దిపేట, జులై11 (వార్త వేదిక సూర్య):

ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్నది కాలం తెచ్చిన కరువు కాదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కుటిల బుద్ధితో తెచ్చిన కరువు అని మాజీ మంత్రి హరీష్‌రావు ఆరోపించా రు. గోదావరి నదిలో కావలసినన్ని నీళ్లు ఉన్నప్పటికీ, కేసీఆర్‌కు ఎక్కడ మంచి పేరు వస్తుందోనన్న ఈర్ష్యతో కన్నెపల్లి పంప్ హౌస్ మోటార్లను ప్రభుత్వం కావాలనే ఆన్ చేయ డం లేదని విమర్శించారు. సిద్దిపేట జిల్లా నంగునూర్ మండలం తిమ్మాయ్ పల్లిలో జరిగిన పెద్దమ్మ దేవాలయ ఉత్సవాల్లో హరీష్ రావు పాల్గొని మాట్లాడారు. సిద్దిపేట జిల్లా పెద్దమ్మ తల్లి రేవంత్ రెడ్డికి సద్బుద్ధిని ప్రసా దించాలని కోరుకున్నట్లు వెల్లడించారు. ఎంత టి కరవు వచ్చినా రైతాంగానికి నీరందించేలా కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారని, మోటార్లు ఆన్ చేస్తే రంగనాయక సాగర్ నిండి, సిద్దిపేట నియోజకవర్గంలోని దాదాపు 70 నుంచి 80 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని స్పష్టం చేశారు. కాళేశ్వరంతో ఒక్క ఎకరం కూడా పండలేదని వెల్లడించిన ముఖ్యమంత్రి తిమ్మాయిపల్లి గ్రామానికి వచ్చి ప్రజలతో మాట్లాడితే అర్థమవుతుందని అన్నా రు. తిమ్మాయిపల్లిలో తాగునీటి కోసం మహి ళలు ఖాళీ బిందెలతో ఎదురుచూసే పరిస్థితి ఉండేదని, కాళేశ్వరం జలాల రాకతో ఈ ప్రాంతం బంగారు పంటలతో కళకళలాడు తోందని సంతోషం వ్యక్తం చేశారు.ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులకు నర్మెట ఫ్యాక్టరీ ద్వారా అద్భుతమైన ఆదాయం లభిస్తోందని తెలిపారు.

# కాళేశ్వరంపై ఎన్డీఎస్ఏ సూచనలే పాటిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

సీఎం మాట్లాడారు. కాళేశ్వరానికి శ్రీపాద ఎల్లంపల్లి గుండెకాయ అయితే మేడిగడ్డ వెన్నెముక రేవంత్‌రెడ్డి తెలిపా రు. మేడిగడ్డ వద్ద బ్యారేజీ నిర్మాణం భారమవు తుందని గతంలోనే ఇంజినీర్లు చెప్పారని, నాడు భారమవుతుందని చెప్పిన ఇంజినీ ర్లే ఇప్పుడు సన్నాయినొక్కులు నొక్కుతున్నారని మండిపడ్డారు. ఆ ఇంజినీర్లను జైలుకు పంప నందువల్లే ఇవాళ ఇలా మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై బీఆర్ఎస్, బీజేపీ నేతలు ప్రజలను తప్పుదోవ పట్టించేలా వ్యాఖ్యలు చేస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో నిర్మాణపర మైన లోపాల కారణంగా నీటిని నిల్వ చేయ డం, ఎత్తిపోయడం సురక్షితం కాదని జాతీయ డ్యామ్ భద్రతా ప్రాధికార సంస్థ (ఎన్డీఎస్ఏ) స్పష్టంగా తేల్చిందని చెప్పారు. అలాంటి పరిస్థితుల్లో నీళ్లు ఎత్తిపోసేయండి అని చెప్పడం ప్రజలను మభ్యపెట్టడమేనన్నారు. మహారాష్ట్ర లో వర్షాల కారణంగా గోదావరిలో ప్రవాహం ఉన్నా, కన్నెపల్లి పంప్‌హౌస్ ద్వారా నీటిని ఎత్తిపోసేందుకు అవసరమైన 93.50 మీటర్ల పంపింగ్ స్థాయి ప్రస్తుతం లేదని, మేడిగడ్డ వద్ద నీటిమట్టం 89.90 మీటర్లే ఉందని సీఎం వివరించారు. అన్నారం, సుందిళ్ల బ్యారేజీల వద్ద కూడా ఇదే పరిస్థితి నెలకొన్నదని, ఎన్డీఎ స్ఏ సూచనల మేరకు గేట్లు మూసి నీటిని నిల్వ చేయడానికి అవకాశం లేదన్నారు. మేడి గడ్డ బ్యారేజీలో 2023 అక్టోబర్‌లో జరిగిన కుంగిపోవడం తర్వాత ఎన్డీఎస్ఏ సమగ్ర పరిశీలన జరిపి, మూడు బ్యారేజీలు నీటి నిల్వకు అనుకూలం కావని తుది నివేదికలో స్పష్టం చేసిందన్నారు. మేడిగడ్డ 7వ బ్లాక్ దెబ్బతినడంతో నీటి మళ్లింపు సాధ్యం కాదని, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు కూడా తీవ్రంగా దెబ్బతిన్నాయని నివేదికలో పేర్కొన్న విషయాలను గుర్తు చేశారు. బ్యారేజీల పునరుద్ధరణ, మరమ్మతులు, డిజైన్ మార్పులు అన్నీ ఎన్డీఎస్ఏ లేదా కేంద్ర జల సంఘం ఆమోదంతోనే చేపట్టాలని నివేదిక సిఫారసు చేసిందన్నారు. కాళేశ్వరం పునరుద్ధరణ పనుల పర్యవేక్షణకు కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రత్యేక సాంకేతిక కమిటీని ఏర్పాటు చేసిందని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్డీఎస్ఏ సూచనల ప్రకారమే ముందుకు సాగుతుందని సీఎం తెలిపారు. మరోవైపు బీఆర్ఎస్ నేతలు వాస్తవాలను విస్మరించి రాజకీయ విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్‌పై కూడా సీఎం విమర్శలు గుప్పించారు. ఈటెల వ్యక్తిగతంగా గౌరవనీయుడేనని, అయితే పూర్తి వివరాలు తెలుసుకోకుండా బీఆర్ఎస్ వాదననే వినిపించడం వల్ల ఆయన గౌరవం దెబ్బతింటోందన్నారు. సాగునీటి శాఖ అధికారులు, ఎన్డీఎస్ఏ నిపుణులతో మాట్లాడి వాస్తవాలు తెలుసుకుంటే మంచిదని సూచించారు. ఈ సందర్భంగా ఈటెల రాజేందర్‌కు సీఎం రెండు సవాళ్లు విసిరారు. మొదటిది, ఎన్డీఎస్ఏను కలిసి నీటిని ఎత్తిపోయడానికి అనుమతించాలని ఒప్పించాలని, అలా చేస్తే రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందన్నారు. రెండోది, కాళేశ్వరం నిర్మాణంలో అవకతవకలు, అవినీతి ఆరోపణలపై సీబీఐ విచారణ వేగవంతం అయ్యేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. ఈ కేసును 2025 సెప్టెంబర్ 1న జారీ చేసిన జీవో నెం.104 ద్వారా సీబీఐకి అప్పగించినప్పటికీ దర్యాప్తు ఎందుకు ముందుకు సాగడం లేదో కేంద్రం సమాధానం చెప్పాలని సీఎం డిమాండ్ చేశారు.

# తెలంగాణపై ఎమిరేట్స్ దృష్టి

హైదరాబాద్, జూలై 11 (వార్తా వేదిక సూర్య):

తెలంగాణలో అంతర్జాతీయ విమానయాన రంగ విస్తరణకు మరో కీలక పరిణామం చోటుచేసు కుంది. ప్రముఖ అంతర్జాతీయ విమానయాన సంస్థ ఎమిరేట్స్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ సార్థన్ శనివారం జూబ్లీహిల్స్‌లో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. భారత్‌లో ఎమిరేట్స్ సేవలు 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జరిగిన ఈ భేటీలో రాష్ట్రం లో విమానయాన రంగ విస్తరణ, పెట్టుబడులు, క్రీడా రంగానికి సహకారం వంటి అంశాలపై విస్తృ తంగా చర్చించారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌కు ప్రపంచంలోనే అతిపెద్ద ప్రయాణికుల విమానాల్లో ఒకటైన ఎమిరేట్స్ ఏ-380 సర్వీసులను ప్రారంభిం చేందుకు సంస్థ సుముఖత వ్యక్తం చేసింది. రాష్ట్రానికి అంతర్జాతీయ అనుసంధానాన్ని మరింత బలోపేతం చేసే దిశగా ఇది కీలక ముందడుగు అవుతుందని సీఎం పేర్కొన్నారు. తెలంగాణ నుంచి ఎమిరేట్స్ విమాన సర్వీసులను మరింత విస్తరించాలని ముఖ్య మంత్రి కోరారు. రాష్ట్రంలో ప్రతిపాదిత రెండు కొత్త విమానాశ్రయాలు అందుబాటులోకి వచ్చిన తర్వాత అక్కడ కూడా ఎమిరేట్స్ మెయింటెనెన్స్, రిపేర్ అండ్ ఓవర్‌హాల్ (ఎంఆర్వో) కార్యకలాపాలను ప్రారంభించాలని సూచించారు. ఇందుకు అవసర మైన అన్ని రకాల మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ సహకారం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. అదే సమయంలో గచ్చిబౌలిలో ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీలో క్రీడాకారుల శిక్షణ, ప్రతిభాభివృద్ధికి ఎమిరేట్స్ సంస్థ కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కింద స్పాన్సర్‌షిప్ అందించాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. దీనిపై సంస్థ వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ సార్థన్ సానుకూలంగా స్పందించినట్లు అధికారులు తెలిపారు. ఈ భేటీ తెలంగాణలో అంతర్జాతీయ వి మానయాన, పెట్టుబడులు, క్రీడా రంగాల అభివృ ద్ధికి కొత్త అవకాశాలకు మార్గం సుగమం చేస్తుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# మధుర గానం మూగబోయింది

(మొదటి పేజీ తరువాయి)

సభ్యులు ఆమెను మైసూర్‌లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్చారు. అయితే చికిత్స పొందుతూ జానకి శనివారం గుండెపోటుతో కన్నుమూశారు. వృద్ధాప్య కారణాలతో తుది శ్వాస విడిచినట్లు జానకి మనవరాలు ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ప్రకటించారు. ఈ వార్తతో ఇండస్ట్రీలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సినీ ప్రముఖులు, సెలబ్రిటీలు జానకి మృతి సంతాపం తెలుపుతున్నారు. కాగా, 1938 ఏప్రిల్ 23న గుంటూరు జిల్లా రేపల్లె మండలం పల్లపట్ల గ్రామంలో జానకి జన్మించారు. సుదీర్ఘ కెరీర్‌లో జానకి తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో సుమారు 50 వేలకుపైగా పాటలు పాడారు. సౌత్ ఇండస్ట్రీలో గాన కోకిలగా ఆమెరు పేరుంది. తొలితరం ఘంటసాల నుంచి మలితరం బాలసుబ్రమణ్యం దాకా ఆమె అద్భుత గీతాలు ఆలపించారు. ఉత్తమ గాయనిగా 4 సార్లు జాతీయ పురస్కారం పొందారు. 33 ఫిల్మ్ అవార్డులు కూడా లభించాయి. ఇక 2013లో జానకిని భారత ప్రభుత్వం పద్మ భూషణ్ అవార్డుతో సత్కరించింది.

### ప్రముఖుల నివాళి

జానకి మృతి పట్ల నందమూరి బాలకృష్ణ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జానకమ్మ లేరనే వార్త నన్ను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. మధురమైన గళంతో సంగీత అభిమానులను జానకమ్మ అలరించారు, ఆమె పాడిన గీతాలు ఎప్పుడూ ప్రజాదరణ పొందుతూనే ఉంటాయి. జానకమ్మ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నా అని బాలయ్య అన్నారు. జానకమ్మ మరణవార్త నా హృదయాన్ని ఎంతో కలచివేసింది. నా సినిమా పాటలకు ఆమె అపురూపమైన గాత్రం అందించారు. మేం తెరపై పలికించిన ఎన్నో భావోద్వేగాలకు జానకమ్మ స్వరమే ప్రాణం పోసింది. జానకి గారి కుటుంబ సభ్యులకు, ఆత్మీయులకు, ఆమెను అభిమానించే కోట్లాది సంగీతాభిమానులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. జానకమ్మ గారు! మీ స్వరం ఎప్పటికీ అమరం, ఓం శాంతి అని చిరంజీవి ఎక్స్‌లో పోస్టు చేశారు. దక్షిణ భారత గానకోకిల, ప్రముఖ నేపథ్య గాయని ఎస్. జానకి మరణం భారతీయ సినీ సంగీత ప్రపంచాన్ని విషాదంలో ముంచెత్తింది. ఆమె మృతి పట్ల ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, మంత్రులు జూపల్లి కృష్ణారావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ప్రముఖ గాయని ఎస్. జానకి గారి మరణం భారతీయ చలనచిత్ర పరిశ్రమకే కాకుండా కోట్లాది మంది సంగీతాభిమానులకు తీరని లోటని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. దక్షిణ భారత సినీ సంగీత ప్రపంచంలో జానకమ్మ తన గళమాధుర్యంతో సంగీతాభిమానుల హృదయాల్లో చెరగని ముద్ర వేశారని కొనియాడారు. అనేక చిత్రాల్లో పాత్రలు, సందర్భాలకు అనుగుణంగా నవరసాలను పలికిస్తూ ఆమె ఆలపించిన గీతాలు శ్రోతలను మంత్ర ముగ్ధులను చేశాయని తెలిపారు. జానకమ్మ తెలుగు వారు కావడం ప్రతి తెలుగు వ్యక్తికి గర్వకారణమని పేర్కొన్నారు. తెలుగు, తమిళం, హిందీతో పాటు మొత్తం 17 భాషల్లో 50 వేలకుపైగా పాటలు ఆలపించి అనేక జాతీయ పురస్కారాలు అందుకున్న మహోన్నత గాయని అని గుర్తు చేశారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరా లని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సాను భూతిని తెలియజేశారు. పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ, జానకి మరణం సంగీత ప్రపంచానికి తీరని లోటని పేర్కొన్నారు. జీవితాంతం సంగీత సాధనకే అంకితమైన ఆమె కఠోర సాధన, మధుర గాత్రం, విశిష్ట గానశైలితో సంగీత రంగంలో చెరగని ముద్ర వేశారని కొనియాడారు. ఆమె ఆలపించిన అమర గీతాలు తరతరాలకు స్ఫూర్తినిస్తూ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని, తెలుగు సంగీత సంప్రదాయానికి అందించిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. కుటుంబ సభ్యులకు, అభిమానులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

# సెమీకండక్టర్ రంగంలో తెలంగాణకు మరో మైలురాయి

(మొదటి పేజీ తరువాయి)

తోహో కోకి సీసాకుషో కంపెనీ లిమిటెడ్ సహ కారంతో ఏర్పాటు చేసిన ఈ అత్యాధునిక కేంద్రాన్ని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ, భారతదేశంలోనే సెమీకండక్టర్ రంగానికి తెలంగాణను ప్రధాన కేం ద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం ప్రణాళికాబ ద్ధంగా ముందుకు సాగుతోందని తెలిపారు. ఆ దిశగా సీఎంపీ ప్యాడ్ టెక్నాలజీ హబ్ ప్రారంభం కీలక మైలురాయిగా నిలుస్తుందన్నారు. సెమీకండక్ట ర్ చిప్‌ల తయారీలో వాఫర్‌ను అత్యంత ఖచ్చితత్వం తో సమతలంగా మార్చేందుకు ఉపయోగించే సీఎంపీ ప్యాడ్లను ఇప్పటివరకు పూర్తిగా విదేశాల నుంచే దిగుమతి చేసుకుంటున్నామని, ఇకపై ఈ అత్యాధునిక సాంకేతికత హైదరాబాద్‌లోనే అందుబాటులోకి రావడం దేశీయ తయారీ రంగానికి ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు, పరిశోధకులు, స్టార్టప్‌లు, పరిశ్రమలకు ఈ కేంద్రం ద్వారా శిక్షణ, పరిశోధన, సాంకేతిక సహకారం అందించనున్నట్లు తెలిపారు. ప్రముఖ విద్యాసంస్థలు, పరిశోధనా సంస్థలు, పరిశ్రమలు, ఎంఎస్ఎంఈల భాగస్వామ్యంతో వచ్చే 18 నుంచి 24 నెలల్లో దేశంలోనే సీఎంపీ ప్యాడ్ల తయారీని ప్రారంభించే లక్ష్యంతో సంయుక్త పరిశోధనలు చేపడుతున్నట్లు వెల్లడించారు. జపాన్ వంటి సాంకేతికంగా అభివృద్ధి చెందిన దేశాలతో భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తూ, పరిశోధన నుంచి చిప్ తయారీ వరకు అవసరమైన పూర్తి సెమీకండక్టర్ ఎకోసిస్టమ్‌ను తెలంగాణలో అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొంది స్తున్నామని మంత్రి వివరించారు. కార్యక్రమంలో తోహో కోకి సీసాకుషో కంపెనీ ప్రతినిధి టకుయా నిషిమురా, జెట్రో బెంగళూరు డైరెక్టర్ జనరల్ స్వస్తి క్ కులకర్ణి, ఇండోబాక్స్ వ్యవస్థాపకుడు, సీఈవో డైసుకే టాంజి, జపాన్ ఇండియా బిజినెస్ బ్యూరో ఛైర్మన్ షిగెమారో యాసుయి, ఐటీ శాఖ సంయుక్త కార్యదర్శి అనుదీప్ దురిశెట్టి, టీ-వర్క్స్ సీఈవో జోగిందర్ తనికెళ్ల తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికలు ఎప్పుడొచ్చినా.. 7 సీట్లు కూడా రావు

(మొదటి పేజీ తరువాయి)

చేపట్టడం లేదని ఆరోపించారు. మేడిగడ్డ బ్యారేజీతో సంబంధం లేకుండానే గోదావరి బేసిన్‌లోని రిజర్వాయర్లను నింపే అవకాశం ఉన్నప్పటికీ రాజకీయ కక్షతో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందన్నారు. ఈ వైఖరి వల్ల తెలంగాణ రైతాంగం కరువు ముప్పును ఎదుర్కొంటోందని విమర్శించారు. నీటిని ఎత్తిపోసి రైతులను ఆదుకోవాలని రిటైర్డ్ ఇంజనీర్లు, నిపుణులు సూచిస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. పరిస్థితి మారకపోతే రాష్ట్రవ్యాప్తంగా రైతులతో కలిసి ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు. అదే సమావే శంలో షాబాద్‌లో జరిగిన దారుణ హత్యల ఘటనపై కేటీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మహిళలు, బాలిక లకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. పోక్సో కేసు నిందితుడికి బెయిల్ లభించ కుండా ప్రభుత్వం సమర్థవంతంగా వాదించలేకపోవడమే ఈ దారుణ ఘటనకు కారణమైందని విమర్శించారు. షాబాద్‌లో జరిగిన ఆరు హత్యలు సాధారణ ఘటన కాదని, ప్రభుత్వ నిర్లక్ష్యం, అసమర్థత కారణంగా జరిగిన ప్రభుత్వ హత్యలు అని కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. నిందితుడికి బెయిల్ రాకుండా చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని, పబ్లిక్ ప్రాసిక్యూటర్ల వైఫల్యంతోనే ప్రమాదకర నేరస్థుడు బయ టకు వచ్చాడని ఆరోపించారు. మహిళల భద్రత విషయంలో ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని, ఈ వైఫల్యానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మహిళలు, బాలికలు భయభ్రాంతులకు గురయ్యే పరిస్థితులు నెలకొన్నాయని, నేరస్థులకు ధైర్యం పెరిగేలా ప్రభుత్వ వైఖరి ఉందని విమర్శించారు. రైతాంగం, మహిళల భద్రత, పాలనా వైఫల్యాలపై ప్రభుత్వం తక్షణం చర్యలు తీసుకోకపోతే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని కేటీఆర్ హెచ్చరించారు.

## హైకమాండ్ ఆదేశిస్తే హరీశ్‌రావుపై పోటీ

(మొదటి పేజీ తరువాయి)

మద్దతుగా ఉంటుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో రెండో సారి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటే ముందస్తు ప్రణాళిక అవసరమని, అందుకే సీఎం ఇప్పటి నుంచే ఎమ్మె ల్యేల పనితీరును సమీక్షిస్తూ అవసరమైన సూచనలు చేస్తున్నా రని చెప్పారు. సీఎం హెచ్చరికల తర్వాత కూడా పనితీరు మెరుగుపరచుకోని ఎమ్మెల్యేల విషయంలో సీట్ల కేటాయిం పుపై సీఎం, పీసీసీ అధ్యక్షుడు, పార్టీ ఇన్‌చార్జి కలిసి నిర్ణయం తీసుకుంటారని వెల్లడించారు. సర్వేలపై వస్తున్న ప్రచారాన్ని పెద్దగా పట్టించుకోవాల్సిన అవసరం లేదని జగ్గారెడ్డి అన్నా రు. ప్రతి పార్టీ తమకు అనుకూలంగా సర్వేలు చేయిం చుకుం టుందని, వాటి ఆధారంగా ఎలాంటి ఆందోళన అవసరం లేదన్నారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వ హయాంలో కూడా ఎమ్మెల్యేల పనితీరుపై ప్రతికూల సర్వేలు వచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. తాను సంగారెడ్డి నుంచి పోటీ చేయనని గతంలో చెప్పినా, వేరే నియోజకవర్గం నుంచి పోటీ చేయనని ఎప్పుడూ చెప్పలేదని జగ్గారెడ్డి స్పష్టం చేశారు. సంగారెడ్డిలో మహిళా రిజర్వేషన్ వచ్చినా, సాధారణ స్థానం గానే ఉన్నా నిర్మలనే కాంగ్రెస్ అభ్యర్థిగా ఉంటారని చెప్పారు. అధిష్ఠానం ఆదేశిస్తే సిద్దిపేటలో హరీశ్‌రావుపై పోటీ చేసేం దుకు కూడా సిద్ధమేనని జగ్గారెడ్డి ప్రకటించారు. పార్టీ నిర్ణయ మే తనకు శిరోధార్యమని, ఎక్కడి నుంచి పోటీ చేయాలన్నా అధిష్ఠానం చెప్పిన విధంగానే ముందుకు వెళ్తానని స్పష్టం చేశారు. రాజకీ యాల్లో శాశ్వతంగా ఎవరూ అజేయులు కాదని వ్యాఖ్యానిం చిన జగ్గారెడ్డి, సిట్టింగ్ ఎమ్మెల్యేలు తాము తప్పనిసరిగా టికెట్ పొందుతామని భావించరాదన్నారు. పార్టీ నిర్ణయం, ప్రజల్లో పనితీరు, నాయకత్వం విశ్వాసమే అభ్యర్థిత్వానికి ప్రమాణ మని స్పష్టం చేశారు.

## రాష్ట్రవ్యాప్తంగా భూ రీ-సర్వేకు శ్రీకారం

(మొదటి పేజీ తరువాయి)

ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో భూ రీ-సర్వే, భూ భారతి అమలు, సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, 2బీహెచ్‌కే ఇళ్ల పంపిణీ, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ తదితర అంశాలపై మంత్రి సమీక్ష నిర్వహించారు. హైదరాబాద్ నుంచి రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ధరణి స్థానంలో భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చినప్పటికీ ప్రజల ఆశించిన స్థాయిలో ఫలితాలు సాధించాలంటే భూ రీ-సర్వే కీలకమని తెలిపారు. పైలట్ ప్రాజెక్టుగా నిర్వహించిన రీ-సర్వేతో 95 శాతం వరకు భూ వివాదాలు పరిష్కారమయ్యాయని పేర్కొన్నారు. తొలి విడతలో ప్రతి జిల్లాలో 70 గ్రామాలను ఎంపిక చేసి సర్వే చేపడుతున్నామని, శిక్షణ పొందిన లైసెన్స్ సర్వేయర్ల సేవలను వినియోగించాలని అధికారులకు సూచించారు. ధరణి కాలం నుంచి పెండింగ్‌లో ఉన్న 9.26 లక్షల సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని మంత్రి ఆదేశించారు. అధిక సంఖ్యలో దరఖాస్తులు తిరస్కరణకు గురవుతున్నాయనే ఫిర్యాదులపై సమగ్ర పరిశీలన జరిపి, నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేసి త్వరితగతిన పరిష్కరించాలని స్పష్టం చేశారు. భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. అదే సమయంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని, నిధులు విడుదలైనా పనులు ప్రారంభించని ప్రాంతాల్లో అధికారులపై చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. పెండింగ్‌లో ఉన్న 2బీహెచ్‌కే ఇళ్లను లబ్ధిదారులకు వెంటనే అప్పగించాలని, రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో గుడిసెల్లో నివసించే నిరుపేద కుటుంబాలకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులందరికీ ఆగస్టు 15 నాటికి కనీసం ఒక జత యూనిఫాం అందేలా చర్యలు చేపట్టాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించిన మంత్రి, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలులో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.






## విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయాలి

**నాగర్ కర్నూల్ జులై 11( వార్తా వేదిక సూర్య ) :**
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ భవన్ లో బిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివిధ విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొని విద్యాహక్కు చట్టం ఏర్పడి 15 సంవత్సరాలు దాటిన నేటికీ అమలుకు నోచుకోవడం లేదని వాపోయారు.ప్రభుత్వాలు మారుతున్నాయే తప్ప పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదని, ప్రభుత్వ పాఠశాలల్లో అరకొర వసతుల మధ్య సతమతమవుతున్నారని వాపోయారు. శిథిలావస్థకు చేరుకున్న పాఠశాల భవనాలకు నూతన భవనాలు నిర్మించాలని, తక్కువ విద్యార్థులు ఉన్నారనే కారణం చేత పాఠశాలలను మూసివేయరాదని వసతులు మెరుగుపరిస్తే విద్యార్థుల సంఖ్య పెరుగుతుందన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో 25% పేద విద్యార్థులకు ప్రవేశాలు కల్పించాల్సిందేనని లేనిపక్షంలో అన్ని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో బి ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ,యూఎస్ఎఫ్ఐ నాయకులు సయ్యద్, ఎంఎస్ఎఫ్ జిల్లా నాయకులు మహేష్, బీసీ విద్యార్థి సంఘం నాయకులు అనిల్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు వెంకటరెడ్డి,మద్దెలబండ సాయిబాబు ,రామ్ చందర్ ,వెంకటేష్,బన్ని, జగదీష్ ,రాము,మరియు ఇతరులు పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ ఫేర్ లో ముఖ్య అతిథిగా పాల్గొన్న మేయర్

**మహబూబ్ నగర్ జులై 11 ( వార్తా వేదిక సూర్య )**



మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోయపల్లి గేట్ సమీపంలో గల వీవీ కన్వెన్షన్ హాల్ లో, ఉమాదేవి ఓవర్సీస్ కన్సల్టెన్సీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రతిష్టాత్మక ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ ఫేర్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి మహబూబ్‌నగర్ మేయర్ గుమ్మల మమత ముఖ్య అతిథిగా విచ్చేసి, జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వీరితో పాటు స్థానిక కార్పొరేటర్ సీబీ పూజిత పాల్గొన్నారు.ఈ సందర్భంగా గౌరవ మేయర్ గారు మాట్లాడుతూ,ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను ఉన్నత చదువుల కోసం విదేశాలకు పంపాలని కోరుకుంటారని, కాబట్టి వారిని ఎప్పుడూ ప్రోత్సహిస్తూ ఉండాలని ఆమె అన్నారు. డబ్బు ఉంటేనే సమాజంలో గుర్తింపు మరియు గౌరవం ఉంటాయని, కాబట్టి ప్రతి ఒక్కరూ కష్టపడి డబ్బు సంపాదించాలని సూచించారు. పిల్లలు కూడా తమ తల్లిదండ్రులకు తమ లక్ష్యాలను వివరించి, బయటకు వెళ్లి చదువుకోవడానికి వారిని ఒప్పించాలి.మొదట్లో ఏదైనా కష్టంగా అనిపించినా, మనసులో ధైర్యం ఉంటే ఎవరైనా, ఏదైనా సాధించవచ్చని ఆమె స్పష్టం చేశారు. మనిషిలో ఎన్నో సాధించగల సామర్థ్యం దాగి ఉంటుందని చెబుతూ, విద్యార్థులందరికీ మేయర్ ఆల్ ద బెస్ట్ చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యావేత్తలు, కన్సల్టెన్సీ నిర్వాహకులు, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## "ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన తహశీల్దార్, కే శ్రీనివాస్

**కొల్లాపూర్ జులై 11 ( వార్తా వేదిక సూర్య ) :**



చిన్నంబావి మండల పరిధిలోని పెద్దమారూర్ గ్రామంలో జరుగుతున్న ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ ప్రక్రియను మండల తహశీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ కురుమూర్తితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ, గ్రామ ప్రజలు ఓటరు ఫారాలను ఎలాంటి తప్పులు లేకుండా నింపి సంబంధిత బీఎల్ఓలకు అందజేయాలని సూచించారు. రైతు వేదిక దగ్గర వద్ద బీఎల్ఓలు గ్రామ ప్రజలు యువకులు.ఎస్ఐఆర్ ఓటరు ఫారాలు నింపడంలో గ్రామ ప్రజలు సహకారం అందించాలని కోరారు అలాగే ఓటరు ఫారాలను ఎలాంటి తప్పులు లేకుండా నింపించి, వాటిని సంబంధిత బూత్ లెవల్ అధికారులకు బీఎల్ ఓలు కు అందజేయాలని తహశీల్దార్ తెలిపారు. వారి వెంట రెవెన్యూ సిబ్బంది ఉన్నారు

# సీసీ రోడ్డు పనులకు శ్రీకారం చుట్టిన కూన శ్రీశైలంగౌడ్

**కుత్బుల్లాపూర్ జులై 11 (వార్త వేదిక సూర్య)**
గాజులరామారం సర్కిల్ పరిధిలోని మహాదేవపురం డివిజన్‌లో అంతర్గత రహదారుల అభివృద్ధిలో భాగంగా సుమారు రూ.37 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మాజీ శాసనసభ్యులు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ గారు ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహాదేవపురం డివిజన్‌లోని అన్ని కాలనీలు, బస్తీలలో మౌలిక సదుపాయాల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్ బాబు గారి సహకారంతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నిధులను ప్రభుత్వం నుంచి మంజూరు చేయించేలా కృషి చేస్తానని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు బుచ్చిరెడ్డి తో పాటు మహాదేవపురం జనరల్ సెక్రటరీ ప్రసాద్ దుగ్యాల, ఉపాధ్యక్షులు రంగారావు, జగదీశ్వర్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ ప్రవీణ్ కుమార్, కమిటీ సభ్యులు మహేశ్వర్ రెడ్డి, దిలీప్ కుమార్,



మల్లారెడ్డి, రామకృష్ణారెడ్డి, యాదగిరి చారి, నవీన్ కుమార్, వెంకట్ రెడ్డి, రాము, అక్షర జ్యోతి మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఎన్. పూలమ్మ, కాలనీవాసులు మరియు పలు కాలనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ధ్వజస్థంభ పునః ప్రతిష్ఠాపన మహోత్సవాలు



**- అంగరంగ వైభవంగా త్రయాహ్నిక ఉత్సవాలు**

**రాజేంద్రనగర్, జులై 11 ( వార్త వేదిక సూర్య ) :**
స్థానిక శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి దేవాలయ ప్రాంగణంలో శిలామయ ధ్వజస్థంభ పునః ప్రతిష్టాపన కార్యక్రమాలు అంగరంగ వైభవోపేతంగా, భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. స్వస్తి శ్రీ చాంద్రమాన పరాభవ నామ సంవత్సర నిజ జ్యేష్ఠ బహుళ ఏకాదశి (శుక్రవారం, జూలై 10) ప్రారంభమైన ఈ త్రయాహ్నిక ఉత్సవాలు, ఆదివారం (జూలై 12) మాస శివరాత్రి వరకు అత్యంత భక్తిపూర్వకంగా నిర్వహించనున్నారు. ఈ దైవిక మహా కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆలయ కార్యవర్గం విజ్ఞప్తి చేసింది. ఆలయంలో వైభవంగా పూజలు, హోమాలు శనివారం ఉదయం నుంచే ఆలయంలో శాస్త్రోక్తంగా వేద మంత్రోచ్ఛారణల మధ్య పూజా కార్యక్రమాలను అర్చక బృందం ప్రారంభించారు. ఉదయం 8 గంటలకు అమ్మవారికి నిత్యారాధన, కుంకుమార్చనలు నిర్వహించారు. అనంతరం 9 గంటలకు యాగశాలలో ప్రాతఃకాల మండపారాధనలు, ఆవాహిత మండపదేవతా మూలమంత్ర హవనాలు చేపట్టారు. ఉదయం 9:30 గంటలకు మహాచండీ సహిత రుద్రహోమము, 11 గంటలకు ధాన్యాధివాసము, ఆధివాసాంగ హోమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటలకు నిత్యపూర్ణాహుతి, మహానివేదన, నీరాజనము సమర్పించి, భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు. సాయంత్రం 6 గంటలకు శ్రీ లలితాసహస్రనామ స్తోత్రపారాయణము, యాగశాలలో సాయంకాల ఆరాధన, ప్రతిష్టాంగ హోమములు జరిగాయి . రాత్రి 7 గంటలకు ఫలాధివాసము, పుష్పాధివాసము, శయ్యాధివాసము, అధివాసాంగ హవనములు నిర్వహిస్తారు. అనంతరం రాత్రి 8 గంటలకు నిత్యపూర్ణాహుతి, నివేదన, నీరాజనం, తీర్థప్రసాద వితరణ చేశారు. ఆదివారం తెల్లవారుజాము నుంచే ధ్వజస్థంభ ప్రతిష్ఠాపన ప్రధాన ఘట్టాలు ప్రారంభం కానున్నాయి. ?ఉదయం 5:00 గంటలకు: సుప్రభాతం, నిత్యఆరాధన, నీరాజనము. ?ఉదయం 6:00 గంటలకు: యాగశాలలో నిత్యహోమము, మూలమంత్ర హోమము. ?ఉదయం 7:00 గంటలకు: గర్తపూజ. ?ఉదయం 7:20 గంటలకు (సుముహూర్తం): రోహిణి నక్షత్రయుక్త, కర్కాటక లగ్న సుముహూర్తమున యంత్ర స్థాపన, ధ్వజస్థంభ ప్రతిష్ఠా మహోత్సవము, ప్రతిష్టాంగ హవనములు. ?ఉదయం 8:30 గంటలకు మహాపూర్ణాహుతి మహోత్సవము. ?ఉదయం 9:00 గంటలకు మహాకుంభప్రోక్షణ, అనంతరం శాంతి కళ్యాణ మహోత్సవము, నివేదన, నీరాజనం, తీర్థప్రసాద వితరణ, మహాదాశీర్వచనం. ?మధ్యాహ్నం 1:00 గంటకు: భక్తులందరికీ మహా అన్నప్రసాద వితరణ ?సాయంత్రం 4:00 గంటలకు మహిళలచే అమ్మవారికి వైభవంగా బోనాల సమర్పణ. ?ఆరోగ్య ప్రదాయిని.. శ్రీ పోచమ్మ తల్లి విశేషంగా మూడు రోజుల పాటు జరిగే ఈ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొనడం భక్తుల పూర్వజన్మ సుకృతమని ఆలయ నిర్వాహకులు తెలిపారు. మానవాళి రక్షణ కోసం వెలసిన జగన్మాత శ్రీ పోచమ్మ అమ్మవారిని పరిపూర్ణ మనస్సుతో ఆరాధిస్తే.. జ్ఞానము, విద్య, సంతోషము, సంతాన సౌభాగ్యం, ధనధాన్యాలు, కీర్తి ప్రతిష్టలతో పాటు ఆయు రారోగ్యాలు చేకూరుతాయని భక్తులు నమ్ముతారు. అమ్మవారి దయ ఉంటే అన్ని ఉన్నట్లే.. దర్శించండి, సేవించండి, తరించండి అని ఆలయ కమిటీ కోరింది.

# కార్మికులకు అన్యాయం జరిగితే సహించేది లేదు

**-బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి**

**కూకట్ పల్లి, జూలై 11 (వార్త వేదిక సూర్య)**
ఏ ఒక్క కార్మికునికి అన్యాయం జరిగిన సహించేది లేదని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట్ చౌరస్తా లోని "సీతమ్మ చాపల పులుసు హోటల్లో" పప్పు అనే కార్మికుడు హోటల్లో పని చేసేవారు. హోటల్ యజమాన్యం పప్పుకి గత నెల వేతనం రావాల్సి ఉండగా సీతమ్మ చాపల పులుసు హోటల్ యజమాన్యం అతన్ని పట్ల నిర్లక్ష్యం చేస్తూ అతనికి వేతనం ఇవ్వకుండా మాయమాటలు చెప్పి అతని ఇబ్బంది పెట్టేవారు. అడిగి అడిగి విసుగు చెందిన పప్పు అనే కార్మికుడు కి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే కార్మికులకు న్యాయం చేస్తారని తోటి కార్మిక మిత్రుల ద్వారా తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన మూసాపేట్ చౌరస్తా లో ఉన్న హోటల్ యజమాన్యం దగ్గరికి వెళ్లి కార్మికుడు



పప్పు కి రావాల్సిన వేతనం ఇప్పించడం జరిగింది. కార్మికుడు పప్పు మాట్లాడుతూ నాకు మా కుటుంబానికి న్యాయం చేసిన కార్మికనాయకుడు రవి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సంతోష్ గౌడ్ సుదర్శన్, జగన్, కిరణ్, పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి పౌరుడు ఓటరు జాబితా సవరణలో భాగస్వామికావాలి





**కూకట్ పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కావేటి నాగార్జున**

**కూకట్ పల్లి, జూలై 11 (వార్త వేదిక సూర్య) :**
అర్హులైన ప్రతి పౌరుడు ఓటరు జాబితా సవరణలో భాగస్వామి కావాలని కూకట్ పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కావేటి నాగార్జున అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలోని కూకట్ పల్లి గ్రామంలో భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమంపై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బాధ్యులు, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ అధ్యక్షులు బండి రమేష్ ఆదేశాల మేరకు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు కావేటి నాగార్జున ఆధ్వర్యంలో బూత్ నెంబర్ 1,2,4,7 బూత్ నెంబర్లలో బిఎల్ఓ లతో కలిసి ఎస్ఐఆర్ ప్రక్రియపై ఇంటింటా అవగాహన కల్పించారు. అనంతరం కావేటి నాగార్జున మాట్లాడుతూ అవసరమైన దరఖాస్తు పత్రాలను సక్రమంగా నింపి ఈ నెల 15వ తేదీలోపు సమర్పించాలని ప్రజలను కోరారు. అలాగే ఓటరు వివరాలు సరైన విధంగా నమోదు కావడం ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి అత్యంత అవసరమని తెలియజేశారు. ఓటు హక్కు ప్రతి పౌరునికి లభించిన అత్యంత విలువైన ప్రజాస్వామ్య హక్కు అని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదు కావడానికి ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియలో ప్రజలందరూ చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. పారదర్శకమైన, ఖచ్చితమైన ఓటరు జాబితా రూపొందించడంలో ప్రజల సహకారం ఎంతో కీలకమని, ప్రతి ఇంటికి వెళ్లి అవగాహన కల్పించడం సామాజిక బాధ్యతగా కాంగ్రెస్ పార్టీ భావిస్తోందని పేర్కొన్నారు.



## కొప్పునూర్ గ్రామంలో బీఎస్పీ ఆధ్వర్యంలో SIR హెల్ప్ డెస్క్ ఏర్పాటు

**కొల్లాపూర్ జులై 11 ( వార్తా వేదిక సూర్య )**
కేంద్ర ప్రభుత్వం చేపట్టిన SIR కార్యక్రమంలో భాగంగా ఈరోజు కొప్పునూర్ గ్రామంలో బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయబడింది. కొల్లాపూర్ నియోజకవర్గ బీఎస్పీ అసెంబ్లీ ఇన్‌చార్జ్ మునిస్వామి తన సొంత గ్రామంలోనీ 4వ మరియు 5వ వార్డులో ఈ సేవా కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా వార్డు ప్రజలకు SIR కార్యక్రమంపై పూర్తి అవగాహన కల్పించడంతో పాటు, వారికి ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. ఫారాలు సక్రమంగా నింపడంలో పార్టీ నాయకులు ప్రజలకు ప్రత్యక్షంగా సహాయం చేసి, అవసరమైన సూచనలు అందించారు.

ఈ కార్యక్రమంలో బీఎస్పీ అసెంబ్లీ అధ్యక్షుడు బొల్లి కురుమయ్య, ఉపాధ్యక్షుడు పోతుగంటి బాలకృష్ణుడు, కోశాధికారి ప్రశాంత్తో పాటు పార్టీ కార్యకర్తలు పాల్గొని హెల్ప్ డెస్క్ నిర్వహణలో చురుకుగా పాల్గొన్నారు.

ప్రజలకు సేవ చేయడం బీఎస్పీ లక్ష్యమని, ఇటువంటి ప్రజా ప్రయోజన కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని పార్టీ నాయకులు తెలిపారు.

## ఓటు హక్కును ఎవరు కోల్పోకుండా ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించాలి

**సర్ ప్రక్రియను విజయవంతం చేయాలి..కాంగ్రెస్ శ్రేణులకు బండి రమేష్ పిలుపు**

**కూకట్ పల్లి, జూలై 11 (వార్త వేదిక సూర్య) :**



కూకట్‌పల్లి నియోజకవర్గంలోని కేపీహెచ్‌బీ రోడ్ నెం.4, మోతీనగర్ డివిజన్ అవంతినగర్ ప్రాంతాల్లో నిర్వహించిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (సర్) కార్యక్రమాన్ని ప్రతి కాంగ్రెస్ నాయకుడు, బీఎల్‌ఏ సభ్యుడు అత్యంత బాధ్యతాయుతంగా నిర్వహించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా కృషి చేయాలని, ఎవరూ తమ ఓటు హక్కును కోల్పోకుండా ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండి సర్ ప్రక్రియ విజయవంతం అయ్యేలా సమిష్టిగా పనిచేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ బాబు, రాఘవేందర్, శ్రీనివాస్, మన్నె గోపాల్ చౌదరి, రాజేష్, అరవింద్, దినేష్, గంధం రాజు, బాబ్జి, తూము మనోజ్, మక్దూం, శివ చౌదరి, బచ్చు మళ్ళీ, సంధ్య, సుజాత, వాణి తదితరులు పాల్గొన్నారు.

## బాలానగర్ డివిజన్‌లో సర్ పై అవగాహన సదస్సు

**బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ప్రతి బూత్ స్థాయిలో సమన్వయంతో పనిచేయాలి**

**బెవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, కూకట్‌పల్లి మెంబర్‌షిప్ డ్రైవ్ ఇన్‌చార్జి గజ్జెల నగేష్**

**బాలానగర్, జూలై 11 (వార్త వేదిక సూర్య) :**



కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాల మేరకు, బాలానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం సర్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బెవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, కూకట్‌పల్లి మెంబర్‌షిప్ డ్రైవ్ ఇన్‌చార్జి గజ్జెల నగేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన బిఆర్ఎస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లతో సమావేశమై సర్ ప్రక్రియపై సమగ్ర అవగాహన కల్పించారు. బూత్ స్థాయిలో చేపట్టాల్సిన చర్యలను వివరించడంతో పాటు, ఏజెంట్లకు ఉన్న పలు సందేహాలను నివృత్తి చేశారు. పార్టీ బలోపేతానికి ప్రతి బూత్ స్థాయిలో సమన్వయంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ అవగాహన సదస్సులో బాలానగర్ డివిజన్‌కు చెందిన బిఆర్ఎస్ పార్టీ 44 బూత్‌ల బూత్ లెవల్ ఏజెంట్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**కాంగ్రెస్ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పూర్తి అంకితభావంతో పనిచేస్తా**

**డీసీసీ కార్యదర్శిగా నియామకానంతరం ముఖ్య నాయకులను మర్యాదపూర్వకంగా కలిసిన శిరీష సత్తూర్**

**కూకట్ పల్లి, జూలై 11 (వార్త వేదిక సూర్య ) :**
రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) కార్యదర్శిగా నియమితులైన శేరిలింగంపల్లి కాంగ్రెస్ నాయకురాలు శిరీష సత్తూర్ మర్యాదపూర్వకంగా శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరకపూడి గాంధీని, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ గౌడ్ ని, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు చల్లా నరసింహా రెడ్డి ని వేర్వేరుగా కలిసి వారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా తనపై విశ్వాసం ఉంచి డీసీసీ కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి శిరీష సత్తూర్ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారం, కాంగ్రెస్ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో పూర్తి అంకితభావంతో పనిచేస్తానని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా నాయకులు శిరీష సత్తూర్‌కు అభినందనలు తెలియజేస్తూ, పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందుల శివకుమార్, ప్రగతి నగర్ 1 వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మాచర్ల విష్ణు, పోసాల రాజు, కనక రెడ్డి, ముత్యం, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
ఆదివారం
12, జూలై 2026
సంపుటి : 2 సంచిక : 53
Follow:

# తవ్వారు... పూడ్చేశారు... రోడ్డు మాత్రం వేయలేదు!

**- ఆదర్శ కాలనీ లో జిహెచ్ఎంసి నిర్లక్ష్యానికి ప్రజలే బలి**

**- పారగన్ బిస్కెట్ కంపెనీ యాజమాన్యం, అధికారుల తీరుపై స్థానికుల ఆగ్రహం**

**- మహిళా కార్మికులు, వాహనదారులకు నిత్యం నరకయాతన : పట్టించుకోని జీహెచ్ఎంసీ యంత్రాంగం**





రాజేంద్రనగర్, జులై 11 ( వార్త వేదిక సూర్య ) :

ప్రైవేట్ సంస్థల సొంత లాభం, అధికారుల పర్యవేక్షణా లోపానికి మైలర్ దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని ఆదర్శ కాలనీ ప్రధాన రహదారే నిదర్శనంగా నిలిచింది. ప్రజా సౌకర్యాలను గాలికొదిలేసి, నిబంధనలను తుంగలో తొక్కిన సదరు కాంట్రాక్టర్, కంపెనీ యాజమాన్యం తీరుపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాలనీలోని పారగన్ బిస్కెట్ కంపెనీ యాజమాన్యం తమ సంస్థ అవసరాల కోసం భారీ విద్యుత్ లైన్ ఏర్పాటు చేసుకునేందుకు గత వారం శివసాయి ధర్మకాంత వరకు రోడ్డును భారీగా తవ్వించింది. పనులు పూర్తైన తర్వాత నిబంధనల ప్రకారం రహదారిని పూర్తిగా పునరుద్ధరించి, యథావిధిగా వాహనాల రాకపోకలకు అనుకూలంగా మార్చాల్సి ఉంది. కానీ, పారగన్ బిస్కెట్ కంపెనీ యాజమాన్యం, సంబంధిత కాంట్రాక్టర్ మాత్రం తవ్విన గోతిని కేవలం మట్టితో పూడ్చి చేతులు దులుపుకున్నారు. దీంతో రహదారి పూర్తిగా దెబ్బతిని, ఈ మార్గంలో ప్రయాణించడమే ఒక పెద్ద ప్రహసనంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు తవ్విన తర్వాత నాణ్యమైన రీతిలో సిమెంట్ లేదా బీటీ వేయకుండా, తాత్కాలికంగా పూడ్చివేయడంతో రోడ్డంతా గుంతలు, ఎత్తుపల్లాలుగా మారింది. ఈ మార్గం కేవలం ఆదర్శ్ కాలనీ వాసులకే పరిమితం కాదు. ఇది శ్రీరామ్ కాలనీ, మధుభన్ కాలనీ, పద్మశాలిపురం, సాయి కాలనీతో పాటు చుట్టుపక్కల ఉన్న పలు నివాస ప్రాంతాలను కలిపే అత్యంత ప్రధాన రహదారి. ప్రతిరోజూ వందలాది మంది ప్రయాణికులు, వాహనదారులు ఈ దారి గుండానే రాకపోకలు సాగిస్తుంటారు. ?ముఖ్యంగా ఈ ప్రాంతంలోని ఫ్యాక్టరీలకు, వివిధ ఉద్యోగాలకు వెళ్లే మహిళా కార్మికులు నిత్యం నరకయాతన అనుభవిస్తున్నారు. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, ఆసుపత్రులకు వెళ్లాల్సిన వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చిన్నారులను స్కూళ్లకు తీసుకువెళ్లే తల్లిదండ్రులు రోడ్డు పరిస్థితి చూసి తీవ్ర ఆందోళన చెందుతున్నారు. సొంత లాభం కోసం రోడ్డు తవ్వి వదిలేసిన పారగన్ బిస్కెట్ కంపెనీ యాజమాన్యానికి పనుల కోసం అనుమతి ఇచ్చిన జీహెచ్ఎంసీ అధికారులు... ఆ తర్వాత రహదారి పునరుద్ధరణను ఎందుకు పర్యవేక్షించలేదని స్థానికులు నిలదీస్తున్నారు. అధికారులు ఏ రకమైన ఒప్పందాలతో ఈ పనులకు పచ్చజెండా ఊపారని వారు ప్రశ్నిస్తున్నారు. రోడ్డు తవ్వేందుకు అనుమతి ఇవ్వడం మాత్రమే కాదు... పనులు పూర్తైన తర్వాత నిబంధనల ప్రకారం, నాణ్యతతో రహదారిని పునర్నిర్మించేలా చూడాల్సిన కనీస బాధ్యత కూడా జీహెచ్ఎంసీ అధికారులదేనని కాలనీ వాసులు స్పష్టం చేస్తున్నారు. దెబ్బతిన్న రోడ్డును పారగన్ బిస్కెట్ కంపెనీ యాజమాన్య ఖర్చులతో తక్షణమే నాణ్యమైన సీసీ (సిమెంట్) లేదా బీటీ రహదారిగా పునర్నిర్మించాలి. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి, ప్రజా ధనాన్ని నష్టం చేస్తూ, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడిన సదరు కంపెనీ యాజమాన్యం, కాంట్రాక్టర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. పర్యవేక్షణలో విఫలమై, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యానికి సహకరించిన సంబంధిత అధికారులపై ఉన్నతాధికారులు విచారణ జరపాలి.

?ఇప్పటికైనా జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి, వెంటనే క్షేత్రస్థాయి పరిశీలన జరిపి, దెబ్బతిన్న రోడ్డుకు శాశ్వత పరిష్కారం చూపి తమ ఇబ్బందులను తొలగించాలని స్థానికులు, వాహనదారులు, మహిళా కార్మికులు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు.




## ఆదర్శ కాలనీలో 'ఎస్ఐఆర్' ఫారాల సేకరణ వేగవంతం

**-ఇంటింటికీ తిరుగుతూ వివరాలు సేకరిస్తున్న బీఎల్‌వో తిరుపతమ్మ**

రాజేంద్రనగర్, జులై 11 ( వార్త వేదిక సూర్య ) :



రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని ఆదర్శ కాలనీలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం అత్యంత వేగవంతంగా కొనసాగుతోంది. ఇందులో భాగంగా బీఎల్‌వో తిరుపతమ్మ కాలనీలోని ప్రతి ఇంటికీ వెళ్లి ఓటర్లు స్వయంగా నింపిన ఎన్యుమరేషన్ ఫారాలను సేకరిస్తున్నారు. ఈ సందర్భంగా బీఎల్‌వో తిరుపతమ్మ మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఓటరు తప్పనిసరిగా తమ ఎన్యుమరేషన్ ఫారాన్ని పూర్తి చేసి, నిర్ణీత గడువులోగా సమర్పించాలని కోరారు. ఫారంలో ఓటర్లు తమ వివరాలను ఎటువంటి తప్పులు లేకుండా కచ్చితంగా నమోదు చేయాలి. దానికి అవసరమైన ధృవీకరణ పత్రాలను తప్పకుండా జత చేయాలి. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి.సరైన వివరాలు అందించడం ద్వారానే ఎలాంటి తప్పులు లేని ఖచ్చితమైన ఓటరు జాబితా రూపొందుతుందని ఆమె స్పష్టం చేశారు. ఈ ఓటరు జాబితా సవరణ కార్యక్రమానికి ఆదర్శ కాలనీవాసుల నుంచి మంచి స్పందన లభిస్తోంది. స్థానికులు బీఎల్‌వోకు పూర్తి స్థాయిలో సహకరిస్తూ, తాము నింపిన ఎన్యుమరేషన్ ఫారాలను త్వరితగతిన అందజేస్తున్నారు. ఓటరు నమోదు, సవరణల కోసం అధికారులు చేస్తున్న ఈ ప్రయత్నంపై కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్‌లో ఉచిత వైద్య శిబిరం

మహేశ్వరం జూలై 11 వార్త వేదిక సూర్య



ప్రజల రక్షణ కోసం నిరంతరం విధులు నిర్వహించే పోలీసు అధికారులు, సిబ్బంది వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిరక్షణ కోసం శ్రీ విశిష్ట మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, తుక్కుగూడ ఆధ్వర్యంలో పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్‌లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ బి. రాజేష్, ఆర్‌జీఐఏ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ వి. శ్రీకాంత్ గౌడ్, పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ బి. లక్ష్మీనారాయణ రెడ్డి, ఎస్సై దయాకర్ రెడ్డి, ఎస్సై వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. వైద్య శిబిరంలో పోలీసు అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులకు రక్తపోటు, రక్తంలో చక్కెర స్థాయిలు ఇతర ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్య సలహాలు అందించారు. ఆరోగ్య పరిరక్షణ, సమతుల ఆహారం, వ్యాయామం క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాల్సిన అవసరంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఫ్యామిలీ ఫిజిషియన్ డా. ప్రశాంత్, గైనకాలజిస్ట్ డా. సుభాషిణి, ఆర్ఎంఓ డా. భార్గవి,పాల్గొని పోలీసు సిబ్బంది వారి కుటుంబ సభ్యులకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య సమస్యలపై తగిన సలహాలు, సూచనలు అందించారు. శ్రీ విశిష్ట మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సీఎండీ డా. ఆర్. రాందాస్ నాయక్ మాట్లాడుతూ, ప్రజల భద్రత కోసం అహర్నిశలు సేవలందిస్తున్న పోలీసు సిబ్బంది ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్తులో కూడా పోలీసు సిబ్బంది, వారి కుటుంబ సభ్యులతో పాటు సాధారణ ప్రజల కోసం ఉచిత వైద్య శిబిరాలు మరియు ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ సందర్భంగా వైద్య శిబిరాన్ని నిర్వహించిన వైద్యులు, నర్సింగ్ సిబ్బంది ఇతర వైద్య సిబ్బందిని పోలీసు అధికారులు అభినందించారు.

## దొంగతనాలు అరికట్టడానికి సీసీ కెమెరాలు ఏర్పాటు

**మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్**

మహేశ్వరం జూలై 11 వార్త వేదిక సూర్య



మహేశ్వరం గ్రామ పంచాయతీ పరిధిలోని స్థానిక మార్కెట్ సముదాయము నందు ప్రజా రక్షణ, భద్రత నిమిత్తం నూతనంగా ఏర్పాటు చేసిన సిసిటివి కెమెరాలను గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్, ఉప సర్పంచ్ జొరల రమేష్, వార్డు సభ్యులతో కలిసి అధికారికంగా ప్రారంభించారు. సర్పంచ్ మాట్లాడుతూ మార్కెట్ సముదాయమునకు నిత్యం వందలాది మంది ప్రజలు, మహిళలు , వ్యాపారస్థులు, కూరగాయల అమ్మకాలు కొనుగోలు నిమిత్తము అనేక మంది వస్తుంటారని, వారి భద్రతను పర్యవేక్షించడంతో పాటు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిఘా కెమెరాలను ఏర్పాటు 50,000/- నిధులతో 6 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ ఈ తెలిపారు. గ్రామ ప్రజల వ్యాపారస్తుల రక్షణే మా మొదటి ప్రాధాన్యత. ఈ యొక్క సిసిటివి కెమెరాల ఏర్పాటుతో మార్కెట్ ప్రాంత పరిధిలో దొంగతనాలు, వేధింపులు అరికట్టవచునని అధెవిధముగా వ్యాపారస్థులు, మహిళలు ఎటువంటి భయాందోళనలు లేకుండా వ్యాపారాలు, కొనుగోళ్లు చేసుకోవచ్చుని, మూడో కన్నుగా పిలవబడే సిసిటివి కెమెరాల నిఘా ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు వారికి కూడా ఈ విజువల్స్ ఎంతగానో ఉపయోగపడతాయని ఒక్క సీసీ కెమెరా 100 మంది సమానమని తెలిపినారు . ఇట్టి కార్యక్రమములో గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్ , ఉప సర్పంచ్ జొరల రమేశ్ , వార్డు సభ్యులు స్వర్ణగంటి సంజీవ, దిద్దెల శ్రీశైలం, పోల్కం బాలయ్య , అవుకాడి శ్రీశైలం మాడుగుల రాజు ఏపూరి ప్రభాకర్, పాల్గొన్నారు.



## సపాయి నుండి సర్పంచ్ గా ఎదిగిన బక్కని లక్ష్మమ్మ

**సర్పంచ్ బక్కని లక్ష్మమ్మకు అభినందనలు తెలిపిన ఎమ్మార్పీఎస్ నాయకులు**

మహేశ్వరం జూలై 11 వార్త వేదిక సూర్య

మహేశ్వరం మండలం కల్వకోల్ గ్రామంలో సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా నాయకులు, మహేశ్వరం మండల ఇంచార్జి బక్కని రవి మాదిగతల్లి

కల్వకోలు గ్రామపంచాయతీకి స్వతంత్ర సర్పంచ్ గా బక్కని లక్ష్మమ్మ గెలుపొందిన సందర్భంగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సర్పంచ్ లక్ష్మమ్మ ను, కొడుకు రవి ని శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించరు, బక్కని రవి తల్లి 20 ఏళ్లుగా పారిశుద్ధ్య కార్మికురాలిగా ఊరికి, ప్రజలకు సేవ చేస్తే, తన కుమారుడు 20 ఏళ్లుగా బక్కని రవి మాదిగ కూడా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో అన్నకు నమ్మిన బంటుగా, ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా అధికార ప్రతినిధిగా, ఉద్యమంలో భాగమై జాతి కోసం, సమాజ బాగు కోసం ప్రజలకు సేవ చేస్తూ శ్రమించారు,ఉద్యమకారుడుగా ప్రజలకు అండగా నిలిచాడు, ఎన్నో సమస్యలను పరిష్కరించడమే కాకుండా ఆపదైన, సాపదైనా కష్టమైన, ఎవరికి కన్నీళ్లొచ్చినా తోడుగా నిలబడ్డాడు. అది కుటుంబ సమస్య ఐనా, పంచాయితీ ఐనా, బడి ఐనా, ఆసుపత్రి ఐనా, పోలీస్ స్టేషన్ సమస్య ఐనా ఇలా తన దృష్టికి వచ్చిన ప్రతీ అంశంలో భాగమై ప్రజలకు సాయం చేశాడు,ఈకార్యక్రమంలో బక్కనిరవి మాదిగ, ఎమ్మార్పీఎస్సీ జిల్లా అధ్యక్షుడు పెంటనోళ్ల నరసింహా మాదిగ, పి శ్రీనివాస్ మాదిగ, గ్రామ ఎమ్మార్పీఎస్ నాయకత్వం తదితరులు ఉన్నారు.

## గొడవపడి యువకుడు ఉరివేసుకొని

వార్తా వేదిక సూర్య దినపత్రిక -(వనపర్తి)

వనపర్తి జిల్లా కేంద్రంలోని గాంధీనగర్కు చెందిన ఓ యువకుడికి (19) ఇన్స్టాగ్రామ్లో పరిచయమైన బాలికతో (17) ప్రేమ వ్యవహారం నడుస్తోంది. శుక్రవారం మధ్యాహ్నం పట్టణంలోని నల్లచెరువు కట్టపై ఇద్దరి మధ్య గొడవ జరిగింది. దీంతో క్షణికావేశానికి లోనైన ఆ యువకుడు తన ఇంటికి వచ్చి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టౌన్ ఎస్ఐ హరిప్రసాద్ తెలిపారు.

## మహిళల సాధికారతకు సమానత్వమే మార్గం: నేదునూరి జ్యోతి

**చట్టసభల్లో 33% మహిళా రిజర్వేషన్ వెంటనే అమలు చేయాలి**

రాజేంద్రనగర్, జులై 11 ( వార్త వేదిక సూర్య ) :



చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌ను తక్షణమే అమలు చేయాలని భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాజేంద్రనగర్‌లోని సీపీఐ కార్యాలయం ఏఆర్ దేవరాజ్ భవన్‌లో జరిగిన మహిళా సమాఖ్య రంగారెడ్డి జిల్లా 5వ మహాసభలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. నారీ శక్తి వందన్ చట్టాన్ని ఆమోదించినప్పటికీ అమలును 2029 వరకు వాయిదా వేయడం సరికాదని విమర్శించారు. మహిళలపై జరుగుతున్న దోపిడీ, వివక్ష, హింసను అరికట్టేందుకు సామాజిక, ఆర్థిక, రాజకీయ సమానత్వం అవసరమని పేర్కొన్నారు. మహాసభలో నూతన జిల్లా కమిటీని ఎన్నుకోగా, గౌరవ అధ్యక్షురాలిగా పి. నీలమ్మ, అధ్యక్షురాలిగా వడ్ల మంజుల, ప్రధాన కార్యదర్శిగా కె. శ్రీదేవిని ఎంపిక చేశారు. ఇతర నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## వార్తలు చదువుతున్నది..తెలుగు యూనివర్సిటీ విద్యార్థులు



**సేవ్ నాంపల్లి క్యాంపస్ అంటూ పదో రోజు వినూత్నంగా నిరసన...10వ రోజు ఉద్యమం ఉధృతం**

కూకట్ పల్లి, జూలై 11 (వార్త వేదిక సూర్య ):

ప్రైవేటు వ్యక్తుల బారి నుంచి తెలుగు యూనివర్సిటీ నాంపల్లి క్యాంపస్ ను కాపాడుకునేందుకు విద్యార్థుల ప్రారంభించిన నిరసన పది రోజులు దాటిన ఉధృతి తగ్గలేదు. శనివారం రోజు సెలవు రోజు అయినప్పటికీ జర్నలిజం విభాగం విద్యార్థులు, భాషా శాస్త్ర, జ్యోతిష్యం విభాగం, విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది అధిక సంఖ్యలో దీక్షలో కూర్చున్నారు. సేవ్ నాంపల్లి క్యాంపస్ అంటూ నినాదాలు హోరెత్తించారు. తెలుగు యూనివర్సిటీ జోలికి వస్తే ఖబర్దార్ హెచ్చరించారు. విద్యార్థులు గల మెత్తితే.. కబ్జాదారులే పారిపోరా అంటూ జర్నలిజం విద్యార్థులు పాటలు పాడుతూ, వార్తలు చదువుతూ, కవితల రూపంలోనూ తమ నిరసన తెలిపారు. స్టూడియో రూపంలో ఓ సెట్ ను అక్కడే వేసి ఆకట్టుకున్నారు. శనివారం రోజు ముఖ్యం శాలు అంటూ తెలుగు యూనివర్సిటీలో జరుగు తున్న ఉద్యమాలను తెలియ జేశారు. సేవ్ నాంపల్లి క్యాం పస్ అంటూ నినదించారు. ఈ సంద ర్భంగా సీనియర్ అధ్యాప కురాలు, తెలుగు వర్సిటీతో రెండు దశా బ్దాలకు పైగా అనుబంధం ఉన్న డాక్టర్ షేక్ హసీనా మాట్లాడుతూ.. తమ యూనివర్సిటీ కాపాడుకోవడానికి విద్యార్థులు చేస్తున్న ఈ ఉద్యమానికి అందరూ మద్దతు పలకాలి అన్నారు. తెలుగు యూనివర్సిటీ సకల కళలకు, వినూత్న కోర్సులకు నిలయమని చెప్పారు. ఇటువంటి యూనివర్సిటీకి బాచుపల్లి, నాంపల్లి క్యాంపస్ లే కాదు.. ఇంకో క్యాంపస్ ఏర్పాటు చేసినా తక్కువే అని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమ ఆవేదనను ఆందోళనను అర్థం చేసుకొని సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు. సరస్వతీ దేవాలయాన్ని, ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టడం సరికాదన్నారు. ఇదే యూనివర్సిటీలో విద్యార్థులకు పాఠాలు నేర్పిన జయధీర్ తిరుమలరావు కూడా విద్యార్థుల ఆవేదనను అర్థం చేసుకోవాలని కోరారు. ఆద్య కళ అంటే తమకు గౌరవమేనని, దానికి మేం వ్యతిరేకం కాదు కానీ, దయచేసి యూనివర్సిటీ జోలికి రావద్దని విన్నవించారు. తెలుగు యూనివర్సిటీ పరిరక్షణ సమితిలో జరిగిన ఈ కార్యక్రమంలో జర్నలిజం, భాష శాస్త్ర, జ్యోతిష్య విభాగం అధ్యాపకులు, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, పీహెచ్డీ స్కాలర్లు అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుడికి దక్కిన అరుదైన గౌరవం



**బీఆర్ఎస్ మైలార్‌లదేవ్‌పల్లి డివిజన్ ఉపాధ్యక్షుడిగా రవీందర్ యాదవ్**

**పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో నియామక పత్రం అందజేత**

**నిజమైన నాయకులకు ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుంది: మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి**

రాజేంద్రనగర్, జులై 11 ( వార్త వేదిక సూర్య ) :

మలిదశ తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి, వారికి రానున్న కాలంలో తగిన అరుదైన గౌరవం దక్కుతుందని పట్లోళ్ల కార్తీక్ రెడ్డి మరోసారి నిరూపించారు. నాడు ఉద్యమాన్ని ఊపిరిగా మలుచుకొని, త్యాగానికి సిద్ధమై, పోరాటాన్ని ఎదిరించి ముందుకు సాగిన కాలం నుండి నేటి వరకు పార్టీలో కొనసాగుతున్న ప్రతి ఒక్క నాయకుడికి కీలక గౌరవం దక్కుతుందని మాజీ మంత్రివర్యులు పి. సబితా ఇంద్రా రెడ్డి, పట్లోళ్ల కార్తీక్ రెడ్డి నిరూపించారు. దానికి నిలువెత్తు నిదర్శనమే నేడు ఉద్యమకారుడైన రవీందర్ యాదవ్ ను బీఆర్ఎస్ పార్టీ మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ ఉపాధ్యక్షులంగా నియమించడం. పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ నియామకం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నియామక పత్రాన్ని అందుకున్న రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమాన్ని నాడు తన ఊపిరిగా మలుచుకొని ఏ విధంగానైతే పోరాడానో, నేడు తనకు ఇచ్చిన పదవికి కూడా అదే రీతిన తగిన న్యాయం చేస్తానని అన్నారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ నాయకులను, కార్యకర్తలను కలుపుకొని, అందరితో మమేకమై పార్టీ కార్యక్రమాలను మరింత ఉధృతంగా ముందుకు తీసుకెళ్తానని ఆయన స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో సుభాష్ రెడ్డి, ధర్మారెడ్డి, ఎర్రోళ్ల యాదన్న, గుమ్మడి కుమార్, రమేష్ ముదిరాజ్, మైసి రెడ్డి, రాము యాదవ్, రాఘవేందర్ యాదవ్, కోనమొల్ల శ్రీనివాస్, సరికొండ దుర్గేష్, మంచర్ల చిరంజీవి, అశోక్ కురుమ, ఏరువా సరితా మహేష్, నవీన్, రమణి యాదయ్య, విజయ్, క్రాంతి కుమార్, నరేష్ యాదవ్, వినోద్, ప్రవీణ్, రిషి తదితరులు ఉన్నారు.

## అత్తాపూర్ సీఐగా సీతయ్య బాధ్యతల స్వీకరణ

రాజేంద్రనగర్, జులై 11 ( వార్త వేదిక సూర్య ) :

పోలీస్ స్టేషన్ నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ)గా సీతయ్య శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు, నేరాల నియంత్రణకు మొదటి ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేశారు. స్టేషన్‌కు వచ్చే ప్రతి బాధితుడికి తక్షణ న్యాయం అందేలా చూస్తామని, ముఖ్యంగా మహిళలు, వృద్ధుల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తామని సీఐ సీతయ్య వెల్లడించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆయన



హెచ్చరించారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
ఆదివారం 12, జులై 2026
సంపుటి : 2 సంచిక : 53
Follow:

# శిథిలావస్థలో ఎస్సీ బాలుర హాస్టల్












**- ప్రమాదపు అంచున విద్యార్థులు..**
**- బాలికల హాస్టల్‌లో మరుగుదొడ్ల కొరత --**
**ఇంటర్ బాలికల హాస్టల్ కొరకు డిమాండ్..**
**- మద్యరహిత గ్రామమే లక్ష్యం: సర్పంచ్ రంజిత్ కుమార్ గౌడ్.**

మహబూబ్ నగర్, జూలై 11(వార్త వేదిక సూర్య బ్యూరో ):
మహబూబ్‌నగర్ జిల్లా నవాబుపేట మండలం యన్మన్‌గండ్ల గ్రామంలోని ప్రభుత్వ ఎస్సీ బాలుర హాస్టల్ శిథిలావస్థకు చేరుకోవడంతో అక్కడ నివసిస్తున్న విద్యార్థులు ప్రాణభయంతో కాలం గడుపుతున్నారు. వర్షాకాలం నేపథ్యంలో భవనం ఎప్పుడైనా కూలిపోయే ప్రమాదం ఉందని గ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

1988లో అప్పటి విద్యాశాఖ మంత్రి పి. ఇంద్రరెడ్డి ప్రారంభించిన ఈ హాస్టల్‌కు దాదాపు నాలుగు దశాబ్దాలుగా సరైన మరమ్మతులు లేకపోవడంతో భవనం పూర్తిగా దెబ్బతిన్నట్లు గ్రామస్థులు తెలిపారు. వందలాది మంది విద్యార్థులు ఇక్కడే ఉంటూ చదువుకుంటున్నప్పటికీ, కొత్త భవనం నిర్మాణం గానీ, సమగ్ర మరమ్మతులు గానీ చేపట్టకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తమవుతోంది.

గ్రామ సర్పంచ్ రంజిత్ కుమార్ గౌడ్, ఉపసర్పంచ్ హన్మంత్ నాయక్ మాట్లాడుతూ, పలుమార్లు సంబంధిత అధికారులకు సమస్యను తెలియజేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ప్రజాప్రతినిధులు వచ్చి హామీలు ఇచ్చి వెళ్లడం తప్ప సమస్య పరిష్కారానికి చర్యలు కనిపించడం లేదని విమర్శించారు.

అదే గ్రామంలోని ప్రభుత్వ బాలికల హాస్టల్‌లో సుమారు 70 మంది విద్యార్థినులు ఉంటుండగా, వారికి సరిపడా మరుగుదొడ్లు లేక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో మరుగుదొడ్ల కొరత కారణంగా విద్యార్థినులు ఇబ్బందులు పడుతున్నారని, పరిశుభ్రత లోపించి ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

ఇంటర్మీడియట్ చదివే బాలికలకు ప్రత్యేక ప్రభుత్వ హాస్టల్ లేకపోవడంతో గత 7--8 సంవత్సరాలుగా అద్దె భవనాల్లోనే హాస్టల్ కొనసాగుతోందని సర్పంచ్ పేర్కొన్నారు. దీనిపై కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి శాశ్వత భవనం మంజూరు చేయాలని కోరారు.

ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రంజిత్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, "మందు రహిత గ్రామంగా యన్మన్‌గండ్లను తీర్చిదిద్దడమే నా లక్ష్యం" అని తెలిపారు. మద్యపానం వల్ల అనేక కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా నష్టపోతున్నాయని, యువత కూడా మద్యానికి బానిస అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలోని మద్యం దుకాణదారులు కూడా సహకరిస్తూ గ్రామంలో మద్యం విక్రయించబోమని లిఖితపూర్వకంగా హామీ ఇచ్చారని వెల్లడించారు.

గ్రామాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని, ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి ఎస్సీ బాలుర హాస్టల్‌కు కొత్త భవనం మంజూరు చేయాలని, బాలికల హాస్టల్‌లో అదనపు మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని, ఇంటర్ బాలికల హాస్టల్‌కు శాశ్వత భవనం నిర్మించాలని సర్పంచ్ రంజిత్ కుమార్ గౌడ్, ఉపసర్పంచ్ హన్మంత్ నాయక్ ప్రభుత్వాన్ని కోరారు.

స్థానిక ప్రజలు కూడా విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని అధికారులు తక్షణమే స్పందించి శిథిల భవన సమస్యను పరిష్కరించాలని, విద్యార్థుల ప్రాణాలకు ముప్పు వాటిల్లకుండా అత్యవసర చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.






## నవాబుపేటలో ఘనంగా ఆది జాంబవ మహారాజ్ జయంతి వేడుకలు...

**బహుజన ఐక్యతకు ప్రతీకగా నిర్వహణ**
**- రాష్ట్రవ్యాప్తంగా జయంతి వేడుకలు జరపాలని పిలుపు...**

మహబూబ్‌నగర్ జులై 11(వార్త వేదిక సూర్య బ్యూరో ):
మహబూబ్‌నగర్ జిల్లా నవాబుపేట మండలంలో ఆది జాంబవ మహారాజ్ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. పాలమూరు జిల్లాలో ఎన్నడూ లేనివిధంగా భారీ ఎత్తున నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల నాయకులతో పాటు వివిధ గ్రామాల నుంచి వచ్చిన బీసీ , ఎస్ సీ , ఎస్ టీ (జేఏసీ ) కార్యకర్తలు, ధర్మ సమాజ్ పార్టీ నాయకులు, ఎంజేఎస్ కార్యకర్తలు, సామాజిక సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, డా. విశారాధన్ మహారాజ్ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఆది జాంబవ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆది జాంబవ మహారాజ్ చూపిన సమానత్వం, సామాజిక న్యాయం, బహుజన ఐక్యత స్ఫూర్తిని ప్రతి గ్రామానికి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

రాబోయే రోజుల్లో బహుజన రాజ్య సాధన కోసం బీసీ , ఎ స్సీ , ఎస్ టీ వర్గాల ప్రజలంతా ఐక్యంగా ముందుకు సాగాలని, ఆది జాంబవ మహారాజ్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి సంవత్సరం మరింత విస్తృతంగా ఈ జయంతి వేడుకలు నిర్వహించేలా కృషి చేయాలని నాయకులు కోరారు.

ఈ కార్యక్రమంలో పలువురు రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు పాల్గొని ఆది జాంబవ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.



## షాబాద్ ఘటనపై బీఆర్ఎస్ ఆందోళన..

**నేతల అరెస్టులతో ఉద్రిక్తత**
**బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్తున్న సబితా ఇంద్రారెడ్డి, ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్ సహా పలువురు నేతలను అడ్డుకున్న పోలీసులు**
**మహిళల భద్రతలో ప్రభుత్వం విఫలమైందని బీఆర్ఎస్ ఆరోపణ.. అరెస్టులపై తీవ్ర నిరసన**

హైదరాబాద్, జూలై 11 ( వార్తా వేదిక సూర్య )
రంగారెడ్డి జిల్లా షాబాద్‌లో జరిగిన దారుణ హత్యల ఘటన రాజకీయంగా తీవ్ర దుమారం రేపింది. బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు బయలుదేరిన బీఆర్ఎస్ నాయకులను పోలీసులు మార్గమధ్యంలో అడ్డుకుని అదుపులోకి తీసుకోవడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్, మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్, పద్మా దేవేందర్ రెడ్డితో పాటు పలువురు నేతలను చేవెళ్ల, శంకర్‌పల్లి ప్రాంతాల్లో పోలీసులు అడ్డుకొని అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్లకు తరలించారు. అరెస్టు అనంతరం సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటనలో బాధితులను పరామర్శించేందుకు వెళ్తున్న ప్రతిపక్ష నాయకులను అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. రాష్ట్రంలో ప్రజల ప్రాణాలు, భద్రతను ప్రభుత్వం గాలికొదిలేసిందని, షాబాద్ ఘటనకు కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నైతిక బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్ వద్ద మాట్లాడిన డా. ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్, రాష్ట్రంలో మహిళలు, బాలికలకు రక్షణ కరువైందని ఆరోపించారు. పోక్సో కేసుల్లో నిందితులపై సకాలంలో చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. బాధిత కుటుంబం ముందుగానే ప్రాణహాని ఉందని ఫిర్యాదు చేసినప్పటికీ పోలీసులు నిర్లక్ష్యం వహించారని, నిందితుడిని వెంటనే అరెస్టు చేసి ఉంటే ఈ దారుణం జరిగేది కాదన్నారు. ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పరిధిలోనే మహిళల భద్రత ప్రశ్నార్థకంగా మారిందని, ప్రభుత్వం ప్రజల రక్షణ కంటే ఇతర అంశాలపైనే దృష్టి పెట్టిందని ఆరోపించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు వచ్చిన ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేయడం ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమేనని విమర్శించారు. షాబాద్ ఘటనపై ప్రభుత్వం వెంటనే సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేశారు. అదే సమయంలో అరెస్టు చేసిన సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్ తదితర నాయకులను వెంటనే విడుదల చేయాలని కోరారు. షాబాద్ ఘటన అనంతరం రాష్ట్రంలో మహిళల భద్రత, చట్టవ్యవస్థ, పోలీసుల తీరుపై అధికార, ప్రతిపక్షాల మధ్య రాజకీయ విమర్శలు మరింత ముదిరాయి.

# రోడ్డు భద్రతే ప్రాణ రక్షణ




**- నవాబుపేట పోలీసుల అవగాహన కార్యక్రమం...**

మహబూబ్ నగర్ జులై 11 (వార్త వేదిక సూర్య బ్యూరో ):
రోడ్డు ప్రమాదాల నివారణకు నవాబుపేట పోలీసులు మండల కేంద్రంలో శనివారం రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్ఐ వి. నరేందర్ నాయకత్వం వహించగా, పోలీస్ సిబ్బందితో కలిసి మండల ప్రజలు, గ్రామ పెద్దలు, యువకులు, వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనల ప్రాముఖ్యతను వివరించారు.

ఈ సందర్భంగా ఎస్ఐ నరేందర్ మాట్లాడుతూ, చిన్నపాటి నిర్లక్ష్యం కూడా ప్రాణాంతక ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీటుబెల్ట్ వినియోగించాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగంగా ప్రయాణించడం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగించడం వంటి చర్యలు ప్రమాదాలకు ప్రధాన కారణాలని హెచ్చరించారు.

మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, ట్రిపుల్ రైడింగ్‌కు పాల్పడరాదని, రోడ్డు దాటేటప్పుడు జీబ్రా క్రాసింగ్‌ను ఉపయోగించాలని, పాదచారులు కూడా ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు.

ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించి, ప్రమాద రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా ఎర్రివే అలీవ్ " సందేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఎస్ఐ నరేందర్ తెలిపారు.

కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు ట్రాఫిక్ నిబంధనలను తప్పకుండా పాటిస్తూ, రోడ్డు ప్రమాదాల నివారణకు తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నవాబుపేట పోలీస్ స్టేషన్ సిబ్బంది, మండల ప్రజలు, గ్రామ పెద్దలు, యువకులు, వాహనదారులు పాల్గొన్నారు.

## మహబూబ్‌నగర్‌లో ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ ఫేర్ ఘనంగా నిర్వహణ






**- ముఖ్య అతిథిగా పాల్గొన్న నగర మేయర్ గుమ్మల మమత శ్రీనివాస్**
**- విదేశీ విద్యపై విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశం**

మహబూబ్‌నగర్, జూలై 11(వార్త వేదిక సూర్య బ్యూరో )
మహబూబ్‌నగర్ నగరంలోని బోయపల్లి గేట్ సమీపంలోని వీవీ కన్వెన్షన్ హాల్‌లో ఉమాదేవి ఓవర్సీస్ కన్సల్టెన్సీ ఆధ్వర్యంలో నిర్వహించిన "ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ ఫేర్" కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మహబూబ్‌నగర్ నగర మేయర్ గుమ్మల మమత శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్థానిక కార్పొరేటర్ సీబీ పూజిత కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మేయర్ గుమ్మల మమత శ్రీనివాస్ మాట్లాడుతూ, నేటి పోటీ ప్రపంచంలో ఉన్నత విద్యకు ఎంతో ప్రాధాన్యం ఉందని, విదేశాల్లో చదువుకోవాలనే లక్ష్యంతో ఉన్న విద్యార్థులను తల్లిదండ్రులు ప్రోత్సహించాలని సూచించారు. విద్యతో పాటు ధైర్యం, పట్టుదల, కష్టపడి పనిచేసే తత్వం ఉంటే ఎలాంటి లక్ష్యాన్నైనా సాధించవచ్చని ఆమె అన్నారు.

విద్యార్థులు తమ భవిష్యత్ లక్ష్యాలను తల్లిదండ్రులతో స్పష్టంగా పంచుకొని వారి సహకారంతో ముందుకు సాగాలని సూచించిన మేయర్, ప్రతి మనిషిలో అపారమైన ప్రతిభ దాగి ఉంటుందని, ఆ ప్రతిభను వెలికితీయడానికి విద్య ఉత్తమ మార్గమని పేర్కొన్నారు. ప్రారంభంలో ఎదురయ్యే సవాళ్లను చూసి వెనుకడుగు వేయకుండా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.

ఈ ఎడ్యుకేషన్ ఫేర్‌లో విదేశీ విద్యకు సంబంధించిన కోర్సులు, ప్రవేశ విధానాలు, స్కాలర్‌షిప్‌లు, వీసా ప్రక్రియ, కెరీర్ అవకాశాలపై నిపుణులు విద్యార్థులు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.

కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యావేత్తలు, ఉమాదేవి ఓవర్సీస్ కన్సల్టెన్సీ ప్రతినిధులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చేనేత సహకార సంఘం అధ్యక్షుడిగా బడుగు మోహన్ బాబు ప్రమాణస్వీకారం

చౌటుప్పల్ జులై 11 వార్త వేదిక సూర్య







మున్సిపాలిటీ పరిధిలోని చేనేత సహకార సంఘం శుక్రవారం జరిగిన ఎన్నికల్లో బడుగు మోహన్ బాబు ప్యానల్ గెలుపొందారు. అధ్యక్షులుగా బడుగు మోహన్ బాబును ఎన్నుకున్నారు శనివారం బడుగు మోహన్ బాబు, మరియు పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేశారు. ఉపాధ్యక్షులు గోశిక శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి కాటబత్తిని భీమయ్య, కోశాధికారి శ్రీమతి బడుగు సావిత్రి , సభ్యులు గా గోశిక నరసింహ, గోశిక లక్ష్మీపతి, దోర్నాల లక్ష్మీనారాయణ, పాపని రామకృష్ణ శ్రీమతి బత్తుల మానస, లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, టిడిపి మునుగోడు నియోజకవర్గం ఇంచార్జ్ బడుగు లక్ష్మయ్య, చౌటుప్పల మాజీ ఎంపీపీ చిక్క నరసింహ చౌటుప్పల మున్సిపాలిటీ మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షులు కందగట్ల బిక్షపతి మరియు గోశిక చక్రపాణి, చౌటుప్పల మాజీ మాజీ ఎంపీటీసీ పెద్ద కృష్ణ, ధర్మకర్త శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి దేవస్థానం ధర్మకర్త బడుగు శ్రీరాములు, శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి దేవస్థానం అధ్యక్షులు బడుగు జయప్రకాష్ శ్రీ భావన ఋషి కళానికేతన్ అధ్యక్షులు బడుగు బాలరాజు గారు ప్రముఖ చేనేత కళాకారులు బత్తుల చంద్రయ్య గారు అభిమానులు మరియు చేనేత పారిశ్రామికులు తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన సంఘం అధ్యక్షులు బడుగు మోహన్ బాబు గారు మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి కృషి చేస్తూ గతంలో మా నాన్న చేసినటువంటి అభివృద్ధి కార్యక్రమాలను ఏ విధంగా పారిశ్రామికులకు అందించారు వారి బాటలోనే నడుస్తూ సంఘ అభివృద్ధికి కృషి చేస్తూ పారిశ్రామికులకు అందవలసినటువంటి ప్రభుత్వ స్కీములు కానీ సంఘం ద్వారా అందించవలసినటువంటి చేనేత వృత్తులపై ప్రత్యేకంగా దృష్టి సాదిస్తూ ముందుకు వెళ్తానని సభాముఖంగా తెలియజేశారు

Follow:
ఆదివారం
జులై 12, 2026
సంపుటి : 2, సంచిక : 53
www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY


# మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ కేంద్రం ప్రారంభం






**సంగారెడ్డి, వార్త వేదిక సూర్య జులై 11:** కంది మండల పరిధిలోని బేగంపేట గ్రామ పంచాయతీలో మహిళల స్వయం ఉపాధి, ఆర్థిక సాధికారతకు తోడ్పాటు అందించేలా ఉచిత టైలరింగ్, కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. గ్రామ సర్పంచ్ ఉమా సాయిగౌడ్ కోరిక మేరకు జేకే పెన్నార్ కంపెనీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిక్షణ కేంద్రాన్ని సర్పంచ్ ఉమా సాయిగౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించే ఉద్దేశంతో ఉచితంగా టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. గ్రామ మహిళల అభివృద్ధికి సహకారం అందించిన జేకే పెన్నార్ కంపెనీ యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శేఖర్, వార్డు సభ్యులు శ్రీకాంత్ నాయక్, సంతోష్, ఆంజనేయులు గౌడ్, వీఓఏ నగేష్, కంపెనీ యాజమాన్య ప్రతినిధులు, మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నూతన భవన నిర్మాణం కోసం ఎమ్మెల్యేకు వినతి



**వలిగొండ: జూలై 11 (వార్తా వేదిక సూర్య) :** వలిగొండ మండల కేంద్రంలో అంబేద్కర్ నూతన భవన నిర్మాణం కొరకు స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి అంబేద్కర్ విగ్రహ కమిటీ అధ్యక్షులు రాపోలు పవన్ కుమార్ ఆధ్వర్యంలో మాల మహానాడు మండల అధ్యక్షులు కూచిమల్ల నాగేష్, జిల్లా అధ్యక్షులు పెరుమాండ్ల యాదగిరి వినతిపత్రం అందజేసి వారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వలిగొండ మండల కేంద్రంలో అంబేద్కర్ భవనం లేకపోవడం వల్ల సామాజిక, విద్య, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను భావితరాలకు తెలియజేయడానికి, ప్రజలకు సమావేశాలు, ఇతర కార్యక్రమాలు నిర్వహణకు అంబేద్కర్ భవనం ఎంతో అవసరమన్నారు. గత ప్రభుత్వ హయాంలో మండల కేంద్రంలో రేగులకుంట వద్ద ప్రభుత్వ స్థలం గుర్తించి అంబేద్కర్ భవన నిర్మాణం కొరకు శంకుస్థాపన చేసి గాలికి వదిలేసినారని, ఇప్పటికైనా తక్షణమే మండల కేంద్రంలో అంబేద్కర్ భవనం మంజూరు చేసి నిర్మాణం చేపట్టాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు వివరించారు.

# పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి

**- తెలంగాణ క్రాంతి దళ్ వ్యవస్థాపక అధ్యక్షులు సంగం రెడ్డి పృథ్విరాజ్**

**వలిగొండ: జూలై 11 (వార్త వేదిక సూర్య)** వలిగొండ మండల కేంద్రంలో శనివారం తెలంగాణ క్రాంతి మండల కమిటీ ఆధ్వర్యంలో "మన ఊరు బడిని మనమే కాపాడుకుందాం" అనే అంశంపై ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో తెలంగాణ క్రాంతి దళ్వ్యవస్థాపక అధ్యక్షుడు సంగంరెడ్డి పృథ్వీరాజ్ యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 23 వేల బడులను మూసివేసే దిశగా ప్రయత్నం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. మనబడి అభివృద్ధి కోసం పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి ఖాళీగా ఉన్న ఎంఈఓ డిఈఓ పోస్ట్ లను వెంటనే భర్తీ చేయాలి. బాలురు బాలికలకు వేరు వేరు మరు గుదొడ్లను ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతు లను పైన పేర్కొన్న వన్నీ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మన ఊరు బడి మన అందరి బాధ్యత, చదువు వెలుగు పంచే ప్రభుత్వ బడులను కాపాడుకుం దాం గ్రామాలలో ప్రభుత్వ పాఠశాల లకోసం అడుగు వేద్దాం రేపటి భవిష్యత్తు తరాల కోసం నిలబడదాం మన బడి మన గర్వం మన పిల్లల భవిష్యత్, బడి ఉంటేనే ఊరు కి వెలుగు ఉంటుంది. మన ఊరు బడి ని భవిష్యత్తును మనమే నిర్మించుకుందాం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు సాయిని యాదగిరి, సిపిఐ మండల కార్యదర్శి సలిగంజి వీరస్వామి, సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, స్వర్ణకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు కొడపర్తి బాలా చారి, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు వెల్లంకి మహేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు వేముల నాగరాజు, మాల



మహానాడు జిల్లా అధ్యక్షుడు యాదగిరి, మండల అధ్యక్షుడు నాగేష్, వెంకటాపురం మాజీ సర్పంచ్ కొత్త నరసింహ, ఉపసర్పంచ్ మమత, గోకారం 3వ వార్డ్ మెంబర్ గణేష్ తెలంగాణ క్రాంతి దళ్ జిల్లా నాయకులు జక్కల మత్స్యగిరి, ఇంజమురి రాము తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ



**మోత్కూరు, జూలై 11 ( వార్త వేదిక సూర్య):** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని శనివారం పట్టణ భాజపా శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాజపా పట్టణ అధ్యక్షురాలు చాడ మంజులారెడ్డి, జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్ గుప్తా, మాజీ పట్టణ అధ్యక్షులు పోచం సోమయ్య, పట్టణ కార్యదర్శి ముత్తినేని తిరుమలేష్, నాయకులు చేకూరి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్ల దరఖాస్తులకు ఆహ్వానం

**మోత్కూరు, జూలై 11 ( వార్త వేదిక సూర్య) :** మండలంలోని దాచారం, దత్తప్ప గూడెం, ఆరెగూడెం గ్రామాలలో ఖాళీగా ఉన్న రేషన్ డీలర్ల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిందని తహశీల్దార్ పి జ్యోతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆరెగూడెం( ఓసి మహిళ) దాచారం బిసి (బి) దత్తప్పగూడెం బి సి( ఏ) మహిళ కు కేటాయించినట్లు చెప్పారు. ఈ దరఖాస్తులను ఈనెల 13 నుండి 27 వరకు ( సెలవు దినాలలో కాకుండా) నిరుద్యోగ యువతీ, యువకులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

# విద్యార్థులకు సైకిల్ పంపిణీ



**మోత్కూరు, జూలై 11 (వార్త వేదిక సూర్య):** మండలంలోని పాటిమట్ల గ్రామంలో రాజామాత ఫౌండేషన్ 14వ వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాటిమట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ముగ్గురు పేద విద్యార్థులకు దాతల సహకారంతో మూడు ట్రై సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ ఫౌండేషన్ అధ్యక్షులు ఉదయ్ కుమార్ రెడ్డి ఉపాధ్యక్షులు మనోహర్ రెడ్డి, పాటిమట్ల సర్పంచ్ బండ రమా విజయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేటి రాజకీయాలకు దర్పణం పడుతున్న నాయకుడు 2000

**- ఎమ్మెల్యే మందుల సామేల్**

**మోత్కూరు, జూలై 11 ( వార్త వేదిక సూర్య):** . రాజకీయ నాయకుడే రచయిత అయితే రాజకీయాలలో క్షీణిస్తున్న విలువలకు దర్పణం పట్టి ,నేటి తరానికి ఆదర్శవంతమైన రాజకీయాలు నేర్పించే ప్రయత్నమే 'నాయకుడు 2000' అని స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. అడ్డగూడూరు మండల కేంద్రానికి చెందిన చెందిన ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ రచయిత ఉప్పునూతల నర్సింహ్మారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని రచించిన నాయకుడు 2000 పుస్తకాన్ని హైదరాబాద్ లోని ఆయన స్వగృహంలో ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే



మాట్లాడుతూ గతంలోనూ ఉపునూతల నర్సింహ్మ రెడ్డి రాజకీయాలపై 'ఉప్పునూతల నర్సింహ్మారెడ్డి కథలు'అన్న పేరుతో వ్రాసిన పుస్తకం ఎంతో ప్రాచుర్యం పొందిందని పేర్కొన్నారు. ఆంధ్రభూమి వారపత్రికలో సీరియల్ గా వచ్చినట్టువంటి ఈ కథనాన్ని పుస్తకం రూపంలో తీసుకురావడం అభినందనీయమన్నారు. నేటి తరం రాజకీయ నాయకులు ఈ పుస్తకాన్ని చదివి చైతన్యం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం రచయిత ఉప్పునూతల నర్సింహ్మ రెడ్డి మాట్లాడుతూ పతనమైపోతున్న రాజకీయ విలువల నుంచి నేటితరం రాజకీయ నాయకులు ఆదర్శవంతమైన నాయకుడుగా ఎదగాలన్న లక్ష్యంతో ఈ కథను వ్రాసినట్లు వివరించారు నేటి తరం రాజకీయ నాయకులు తప్పక చదవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ లక్ష్మీ నర్సింహ్మ రెడ్డి, వెంకన్న, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం దళితులను పట్టించుకోవడం లేదు

**తుర్కపల్లి జూలై 10 వార్తా వేదిక సూర్య** కాంగ్రెస్ ప్రభుత్వం దళితులను పట్టించుకోవడ ంలేదని తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు కొమ్మిరి శెట్టి నరసింహులు అన్నారు. శు క్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భువనగిరిలో బిసి విజయభేరి సభను ప్రజలు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అన్నారు. అధికార పార్టీ వారు ఎన్ని అడ్డంకులు చేసినా ఎన్ని ప్రయ త్నాలు చేసినా ప్రజలు సభకు వచ్చి విజయవంతం చేశారని అన్నారు. ఆలేరు నియోజకవర్గంలో ఏడు పిఎసిఎస్ చైర్మన్ లను ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్ని కల ద్వారా ఎన్నుకోవాలి కానీ కాంగ్రెస్ ప్రభుత్వం దొడ్డిదారి రాజకీయాలు చేసి ఎన్నుకున్నారని అన్నారు. ఒక్క ఎస్సి కి కూడా పిఎసిఎస్ చైర్మన్ పదవి ఇవ్వలేదని అన్నారు. ప్రతి గ్రామంలో 25% ఎస్సీలు ఉన్నారని, ఎస్సీలకు ఒక్క చైర్మన్ పదవి ఇవ్వకుండా వారిని అగౌరవపరిచారని అన్నారు. మూడు ఓసీలు, మూడు బీసీలు, ఒకటి ఎస్టీలకు ఇచ్చి ఎస్సీలకు ఇవ్వకుండా దుర్మార్గమైన ఆలోచన చేశారని, అట్టి ఆలోచనలు మానుకోవాలని అన్నారు. 65% గ్రామాల్లో బీసీలు ఉన్నారని మండలంలో మదర్ డైరీ, మార్కెట్ కమిటీ చైర్మన్ నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు .రాబోవు కాలంలో బీసీ ల కోసం అనేక పోరాటాలు చేస్తామని అన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మోత్కుపల్లి రఘు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పాంగల కిష్టయ్య,



మండల రైతు విభాగం అధ్యక్షుడు గుండెబోయిన కృష్ణమూర్తి, మండల అధ్యక్షుడు గోనె కృష్ణ, మండల యూత్ కార్యదర్శి రావుల రాజు, మాజీ సర్పంచ్ బోళ్ల ప్రకాష్ పాల్గొన్నారు.

# భువనగిరి నల్గొండ రహదారిపై ఏర్పడిన గుంతలను వెంటనే పూడ్చాలి

**- సిపిఎం డిమాండ్**

**వలిగొండ: జూలై 11 (వార్త వేదిక సూర్య) :** భువనగిరి - నల్గొండ రహదారిపై అక్కంపల్లి నుండి టేకులసోమారం వరకు గుంతల మయమైన బీటీ రోడ్డుకు వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని ప్రజలు ప్రమాదాల గురవుతున్న పట్టించుకోని అధికారుల ఎమ్మెల్యే నిర్లక్ష్య వైఖరి వెంటనే వీడాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు . శనివారం రోజున అక్కం పల్లి స్టేజి వద్ద ఏర్పడిన గుంతలను పూడ్చాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో రాస్తారోకో కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ భువనగిరి-నల్గొండ ప్రధాన రహదారి పై అక్కంపల్లి నుండి టేకుల సోమారం గ్రామం వ



రకు అనేక చోట్ల పెద్ద ఎత్తున గుంతలు పడి అనేక మంది ప్రయాణికులు ద్విచక్ర వాహనదారులు కారులలో, ఆటోల్లో ప్రయాణించే వారు ప్రమాదాలకు గురవుతున్నారని ఇటీవలీ కాలంలో ఆటో మరియు ద్విచక్ర వాహన లకు చెందిన ప్రయాణికులు ఈ గుంతలో పడి కాళ్లు చేతులు విరిగిపోయాయని ఎన్నిసార్లు అధికారులకు విన్నవించిన పట్టించుకునే పరిస్థితి లేదన్నారు గుంతల మయమైన రోడ్డు మరమ్మత్తులు చేసే విషయంలో ఎమ్మెల్యే ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని వెంటనే రోడ్డు మరమ్మత్తుల కోసం తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు స్థానిక ఎమ్మెల్యే స్పందించని పక్షంలో పరిసర గ్రామాల ప్రజల్ని సమీకరించి పెద్ద ఎత్తున రోడ్డు దిగ్బంధనం కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కల్కూరి ముత్యాలు, సిపిఎం నాయకులు కొండూరు సత్తయ్య,ఉండ్రాటి పాపయ్య, శీలం ఇందిర, చేగురి నగేష్,వేముల నాగరాజు, మైసొల్ల నరేందర్, సురేందర్, ఆవనగంటి గణేష్,సల్మాన్,దుర్గయ్య, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
ఆదివారం
జులై 12, 2026
సంపుటి : 2, సంచిక : 53
Follow:




# రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య**

**తుర్కపల్లి జూలై 10 వార్తా వేదిక సూర్య** రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై నూతన నియమితులైన పాలకవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. తుర్కపల్లి మండల కేంద్రం నుండి పిఎసిఎస్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు .ఈ సందర్భంగా నూతన పాలకవర్గానికి రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. అనంతరం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో తుర్కపల్లి పిఎసిఎస్ చైర్మన్గా ధనావత్ శంకర్ నాయక్ తో పాటు నూతన పాలకవర్గ సభ్యులను ప్రమాణ స్వీకారం చేయించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార సంఘాలు రైతుల ఆర్థిక అభివృద్ధికి కీలకమైన సంస్థలని అన్నారు. రైతులకు అవసరమైన రుణాలు ఎరువులు ,విత్తనాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను పారదర్శకంగా అందించి సంఘాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని అన్నారు. రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం రైతుల అభ్యున్నతికి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని అన్నారు .రైతును రాజుగా చేయడమే ప్రభుత్వ ధ్యేయమని, రైతులకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి ,సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు చాడ భాస్కర్ రెడ్డి ,స్థానిక సర్పంచ్ సోమల వెంకటేశం, కాంగ్రెస్ మండల మహిళా అధ్యక్షురాలు తుమ్మల మమతా తిరుపతిరెడ్డి, సర్పంచులు భూక్య రాజారాం నాయక్, ధరావత్ రమేష్ నాయక్ ,బానోతు బులి వీరన్న నాయక్, కర్రె మాధవి



కరుణాకర్ గౌడ్, జేరుపోతుల కరుణాకర్, దొనికేని రేణుక వెంకటేష్ యాదవ్, తునికి లక్ష్మీ రామ్ రెడ్డి, బొత్త రాములు, సోన్నాయిల రఘు ,కోమటిరెడ్డి సంతోష భాస్కర్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్లు మోత్కుపల్లి రవి, బానోతు వినోద్ ,జాగిల్లపురం సతీష్, గుగులోతు హనుమంతు నాయక్, పనగట్ల సుదర్శన్ గౌడ్, ఒగ్గు బిక్షపతి, వంగ నారాయణరెడ్డి, సడల లత, సింగం శ్రీనివాస్, రామగిరి మహేష్ కుమార్, సిద్ధంకి లక్ష్మి, పాముల రాజు, పిఎసిఎస్ సీఈఓ లు నారా రమేష్, బొర్రెడ్డి జనార్దన్ రెడ్డి, నాయకులు ,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 13న నులి పురుగుల నివారణోత్సవన్ని జయప్రదం చేయండి



**తుర్కపల్లి జూలై 10 వార్తా వేదిక సూర్య** ఈనెల 13వ తేదీన నిర్వహిస్తున్న జాతీయ నులిపురుగుల నివారణోత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మండల వైద్యాధికారి డాక్టర్ రుచిరా రెడ్డి అన్నారు .శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సోమవారం జరిగే ఈ బృహత్కార కార్యక్రమాన్ని అందరూ సహకరించి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు బిక్షమయ్య ,ఏపీవో ఎర్ర నారాయణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## వాటర్ క్యాన్లు పంపిణీ



**మోత్కూరు, జూలై 11 ( వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ పరిధిలోని 10 వార్డులోని ధర్మపురం గ్రామంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ పల్లెర్ల వెంకన్న గుప్తా సహకారంతో శనివారం ప్రజలకు వాటర్ క్యాన్లు అవార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వర్రె మహేందర్ గ్రామ శాఖ అధ్యక్షులు అంకర్ల రమేష్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వర్రె సోమయ్య , ఏనుగుల నర్సింహ్మ,వేముల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీని తక్కువ అంచనా వేయొద్దు

**- మీర్జా ఫజల్ బేగ్**



**రామన్నపేట, జూలై 11 వార్తా వేదిక సూర్య :** తెలంగాణలో తెలుగుదేశం పార్టీని తక్కువ అంచనా వేయడం రాజకీయంగా పెద్ద పొరపాటు అవుతుందని టీడీపీ రామన్నపేట మండల అధ్యక్షుడు మీర్జా ఫజల్ బేగ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు టీడీపీపై చిన్నచూపు వీడి ప్రజల అభిప్రాయాన్ని గౌరవించాలని ఆయన సూచించారు.శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీకి ప్రతి గ్రామంలోనూ నిబద్ధత కలిగిన కార్యకర్తలు ఉన్నారని తెలిపారు. పదవుల కంటే ప్రజా సమస్యల పరిష్కారానికే పార్టీ ప్రాధాన్యం ఇస్తుందని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేయడం టీడీపీ సిద్ధాంతమని పేర్కొన్నారు.తెలంగాణలో పార్టీ ప్రత్యక్షంగా కనిపించకపోయినా బలమైన కేడర్ ఇప్పటికీ కొనసాగుతోందని, రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలను పార్టీ నాయకత్వం, కార్యకర్తలు ఎప్పటికప్పుడు గమనిస్తున్నారని అన్నారు. సమయం వచ్చినప్పుడు పార్టీ శక్తిని ప్రజల మద్దతుతో చాటుకుంటామని విశ్వాసం వ్యక్తం చేశారు.సిరిపురం చేనేత సహకార సంఘం ఎన్నికల్లో స్వతంత్రంగా పోటీ చేసి సాధించిన ఫలితాలు పార్టీ బలం, కార్యకర్తల నిబద్ధతకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీని బలహీనంగా అంచనా వేయడం రాజకీయంగా సరైన నిర్ణయం కాదని అన్నారు.రాజకీయాల్లో పరస్పర గౌరవం, ప్రజాస్వామ్య విలువలను అన్ని పార్టీలు పాటించాలని, ప్రజల తీర్పును గౌరవిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి అందరూ కృషి చేయాలని మీర్జా ఫజల్ బేగ్ పిలుపునిచ్చారు.

# ఎస్సైపై చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే లింగయ్య డిమాండ్

**రామన్నపేట, జూలై 11: (వార్తా వేదిక సూర్య) :** రామన్నపేట మాజీ వైస్ ఎంపీపీ శ్రీమతి బద్దుల ఉమా భర్త, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు బద్దుల రమేష్తో రామన్నపేట ఎస్సై సతీష్ అనుచితంగా ప్రవర్తించారని ఆరోపిస్తూ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శనివారం తీవ్రంగా ఖండించారు.చేనేత సహకార సంఘ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ మద్దతు ప్రకటించేందుకు వెళ్లిన బద్దుల రమేష్ను ఎస్సై సతీష్ దుర్భాషలాడడంతో పాటు భౌతికంగా దాడి చేసినట్లు ఆయన ఆరోపించారు. ఇటువంటి ఘటనలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు.ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేసిన చిరుమర్తి లింగయ్య రామన్నపేట పోలీస్ స్టేషన్కు వెళ్లి సీఐను కలిసి, సంబంధిత ఎస్సైపై తక్షణమే శాఖాపరమైన చర్యలు తీసుకుని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటన వెనుక రాజకీయ ఒత్తిళ్లు, అధికార పార్టీ నాయకుల ప్రేరేపణ ఉండి ఉండొచ్చనే





అనుమానాన్ని కూడా వ్యక్తం చేశారు.ప్రతిపక్ష నాయకులను భయభ్రాంతులకు గురిచేసే ప్రయత్నాలను బీఆర్ఎస్ పార్టీ సహించదని ఆయన స్పష్టం చేశారు. ఎస్సై సతీష్ బేషరతుగా క్షమాపణ చెప్పడంతో పాటు, సంబంధిత అధికారులు ఆయనపై తగిన క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రామన్నపేట పోలీస్ స్టేషన్ను ముట్టడించి ప్రజాస్వామ్యబద్ధంగా భారీ స్థాయిలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.అనంతరం గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బద్దుల రమేష్ను చిరుమర్తి లింగయ్య పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు అండగా ఉంటారని భరోసా కల్పించారు.

# తెలంగాణ యాస భాషతో కూడిన సినిమా "మారెమ్మ"ను ఆశీర్వదించండి

**- నిర్మాత బండారు మయూరి రెడ్డి**

**చౌటుప్పల్ జులై 10 వార్త వేదిక సూర్య :** శ్రీ గాయత్రి జూనియర్ కళాశాల కరస్పాండెంట్ భీమిడి సుభాష్ రెడ్డి గారి ఆధ్వర్యంలో, నేడు లక్కారం గ్రామంలోని వీవీఎం గార్డెన్స్లో "మారెమ్మ" సినిమా ప్రమోషన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిత్ర నిర్మాత బండారు మయూర్ రెడ్డి, కో-ప్రొడ్యూసర్ కుషాల్ రెడ్డి , చిత్ర కథానాయకుడు మాధవ్ భూపతి రాజు, కథానాయిక దీప బాలు గారు పాల్గొని చిత్ర విశేషాలను ప్రేక్షకులతో పంచుకున్నారు.ఈ సందర్భంగా నిర్మాత బండారు మయూర్ రెడ్డి మాట్లాడుతూ, "మారెమ్మ" చిత్రం తెలంగాణ ప్రాంతంలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన గ్రామదేవత మారెమ్మ తల్లి మహిమను, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, గ్రామీణ జీవన విధానాన్ని ప్రతిబింబించేలా ఎంతో శ్రద్ధతో రూపొందించామని తెలిపారు. ఈ చిత్రం ప్రతి గ్రామం యొక్క సంస్కృతి, సంప్రదాయాలను ప్రేక్షకులకు దగ్గర చేసే ప్రయత్నమని, గ్రామాలలో కొలువై ఉన్న గ్రామదేవతల ఆరాధన, వాటి విశిష్టతను క్లుప్తంగా, హృద్యంగా ఈ చిత్రంలో చూపించామని వివరించారు. ప్రతి కుటుంబం ఈ చిత్రాన్ని థియేటర్లలో వీక్షించి ఆదరించాలని ఆయన కోరారు.హీరో మాధవ్ భూపతి రాజు మాట్లాడుతూ.. నా మొదటి సినిమా మారెమ్మ సినిమా కావడం చాలా సంతోషంగా ఉంది "మారెమ్మ" చిత్రం ప్రతి ఒక్కరినీ ఆకట్టుకునే విధంగా రూపొందిందని, ప్రేక్షకుల ఆశీర్వాదాలతో ఈ చిత్రం ఘనవిజయం సాధిస్తుందనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు , కుటుంబ సమేతంగా ప్రతి ఒక్కరూ థియేటర్లలో వీక్షించి చిత్రాన్ని విజయవంతం చేయాలని కోరారు.కార్యక్రమంలో శ్రీ గాయత్రి జూనియర్ కరస్పాండెంట్ భీమిలి సుభాష్ రెడ్డి ,చిత్ర నిర్మాత బండారు మయూర్ రెడ్డి , కో ప్రొడ్యూసర్ కుషాల్ రెడ్డి, డైరెక్టర్ మంచాల నాగరాజు, హీరో మాధవ్ భూపతి రాజు, హీరోయిన్ దీప బాలు, నటీనటులు మరియు శ్రీ గాయత్రీ కాలేజీ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు .





## సిరిపురం చేనేత సహకార సంఘం నూతన ఉపాధ్యక్షుడు, డైరెక్టర్లకు సిపిఎం గ్రామ శాఖ ఘన సన్మానం



**రామన్నపేట, జులై 11(వార్తా వేదిక సూర్య) :** రామన్నపేట మండలంసిరిపురం చేనేత సహకార సంఘం ఎన్నికల్లో ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన సిపిఎం నాయకుడు భారత మృత్యుంజయ, డైరెక్టర్గా ఎన్నికైన జెల్ల శ్రీనాథంలను సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా నూతన ఉపాధ్యక్షుడు భారత మృత్యుంజయ మాట్లాడుతూ, సహకార సంఘం ఎన్నికల్లో తనను గెలిపించిన సభ్యులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. చేనేత కార్మికులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన సబ్సిడీలు అర్హులందరికీ అందేలా కృషి చేస్తానని, గిడ్డంగుల్లో నిల్వ ఉన్న వస్త్రాలను ప్రభుత్వం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని, రంగుల అద్దకానికి అవసరమైన నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరుతానని తెలిపారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అలాగే ఎన్నికల్లో తనకు మద్దతు తెలిపిన అఖిలపక్ష నాయకులకు, చేనేత కార్మికులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు బల్గూరి అంజయ్య, మాజీ ఎంపీటీసీ బడుగు రమేష్, గ్రామ శాఖ కార్యదర్శి అంబటి మల్లారెడ్డి, రాపోలు ప్రభాకర్, కూనూరు వెంకటేశం, మోటే స్వామి,గుంజె సైదులు, దాడి మల్లారెడ్డి,కూనూరు గణేష్,ఎండీ అక్బర్, మార్త భూపాల్ రెడ్డి,కంకల నరసింహ తదితరులు పాల్గొన్నారు.







Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**